

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 37 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 07, జనవరి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# బడా నేతలే.. భూ కబ్జాదారులు



పాలన మారిన పాత పద్ధతే

భూకబ్జాదారులకు ప్రధాన బలం రెవిన్యూ,మున్సిపల్ అధికారులు

అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలు కబ్జాలు చేస్తున్నారు

నీతి నియమం ఏమాత్రం లేదు

ఖాళీ భూమి కనబడితే చాలు కబ్జాలే కబ్జాలు

గ్యాంగులుగా ఏర్పడుతూ కబ్జా భూములపై మకాం వేస్తున్నారు

కోర్టు కేసుల్లో గల భూములలో పెద్దపెద్ద ఇండ్లు కట్టిస్తున్నారు

సెటిల్మెంట్లకు అడ్డాలుగా మారుతున్న క్యాంపు కార్యాలయాలు

దొంగ పత్రాలు సృష్టించుడు సామాన్యుల భూములపై పడడం

వేల కోట్లకు పరిగెత్తాలంటే ప్రధాన వ్యాపారం భూకబ్జాలే

డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన నగరాలన్నీ కబ్జాల పాలవుతున్నాయని డాక్టర్ బరిగెల శివ మనోవేదన చెందారు. ఉన్నోడు కబ్జాలు చేస్తే వ్యాపారం పేదోడు భూ రక్షణ కోసం తాపత్రయపడితే కబ్జాదారుడుగా చిత్రీకరిస్తూ ప్రభుత్వ యంత్రాంగాలన్నీ భూకబ్జాదారుల మోజులో పడి పేదోల్లను అణిచివేస్తూ వికృతమైన కేసులు కట్టిస్తూ కబ్జాలు చేస్తున్నానన్నారు.ఒక్క హైదరాబాద్ మహానగరంలోనే లక్షల కోట్లకు పరిగెత్తే విధంగా భూముల వ్యాపారాలు సాగుతుండడం దానికి తోడు విపరీతమైన కబ్జాలు చేయబడుతుండడం ప్రజాప్రతినిధుల పుణ్యమే అని గుర్తు చేశారు.సామాన్యుల భూములపై రాత్రికి రాత్రే పట్టాలు మార్పిడి చేయబడుతూ రాత్రికి రాత్రే బిల్డింగ్ నిర్మాణాల కొరకు అనుమతులు ఇవ్వబడుతూ రాత్రికి రాత్రి సామాన్యులపై పదుల సంఖ్యలో కేసులు కట్టబడుతూ సాధారణ ప్రజల భూములను కబ్జాలు చేసే విషయంలో వాళ్లను నోరు మెదపకుండా చేస్తూ నాయకులు అధికారులు ఏకమై భూకబ్జాల బాట పడుతున్నారన్నారు.వరంగల్ కాకతీయ మహానగరాన్ని కబ్జాలపాలు చేస్తూ కాజేస్తున్నారని ఒకరు పోతే మరొకరు కబ్జాలబాటపడుతున్నారు తప్ప మహా

- మిగతా 2లో..

తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి కానుక..

## కీలక హామీల అమలు



**హైద్రాబాద్, 6 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు ప్రకటించింది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వరుసగా సంక్షమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం, ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న హామీల అమలుపై ప్రత్యేక దృష్టి సారించింది. ఉద్యోగుల బకాయిలను ప్రతీ నెలా నిర్దేశిత మొత్తంలో విడుదల చేస్తూనే, మహిళల ఆర్థిక భద్రతకు బలమిచ్చేలా కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టుతోంది. ఈ క్రమంలోనే అర్హత ఉన్నప్పటికీ గతంలో వివిధ కారణాలతో లబ్ధి పొందలేని వారికి మరో అవకాశం కల్పించాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. ఇందుకు సంబంధించి విధి విధానాలను ఖరారు చేసి అధికారిక ప్రకటన చేసింది. గతంలో ఇచ్చిన హామీలను అమలులోకి తెచ్చే దిశగా ఈ నిర్ణయం కీలక అడుగుగా భావిస్తున్నారు. సంక్షమ పథకాల అమలులో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మ పథకాలకు అర్హత ఉన్నా ఇప్పటివరకు లబ్ధి పొందని వారందరికీ మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వం

- మిగతా 2లో..

## హైదరాబాద్‌కు నిరంతర రాయంగా నీరు

రూ.8000 కోట్లతో ఓఆర్ఆర్ చుట్టూ వాటర్ గ్రిడ్!

ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ 140 కిలోమీటర్ల వాటర్ రింగ్ మెయిన్ నిర్మాణం

ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర నివేదికను సిద్ధం చేసిన జలమండలి

త్వరలో ప్రభుత్వానికి డీపీఆర్ సమర్పించి పరిపాలన, ఆర్థిక అనుమతులు కోరనున్న అధికారులు

గోదావరి, కృష్ణా సహా అన్ని నీటి వనరులను అనుసంధానించి సరఫరా

7




## విద్యాసంస్థ అధినేత కీచకపర్వం

పదో తరగతి విద్యార్థినిపై అఘాయిత్యం

జగద్గిరిగుట్టలోని 'నిస్సీ స్వాతి' స్కూల్‌లో దారుణం

అదనపు తరగతుల పేరిట గదికి పిలిపించుకుని ప్రధానోపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన

నిందితుడు విజయ్‌కుమార్‌కు దేహశుద్ధి చేసిన విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు

నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



2



## నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఈస్ట్ జోన్ డీసీపీని మర్యాదపూర్వకంగా కలసిన డాక్టర్ బరిగెల శివ

నూతన సంవత్సర శుభసందర్భంగా జై భీమ్ సంస్థల ఫౌండర్ & చైర్మన్ డాక్టర్ బరిగెల శివ గారు, ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి IPS గారిని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సమాజ న్యాయం, విద్య, ఆరోగ్యం మరియు యువత అభివృద్ధి కోసం కలసికట్టుగా పనిచేయాలనే అభిప్రాయాలను ఇద్దరూ పంచుకున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# కోర్సు నుంచి నేరానికి ఏటీఎం చోరీలో పట్టుబడ్డ సైబర్ విద్యార్థి



**హైదరాబాద్, 6జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

సైబర్ క్రైమ్‌కు సంబంధించిన కోర్సులు నేర్చుకుని ఉపాధి పొందాలనే ఆశతో హైదరాబాద్‌కు వచ్చిన ఓ యువకుడు చివరకు నేర మార్గాన్ని ఎంచుకున్నాడు. శిక్షణలో నేర్చుకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ ఏటీఎంలలో నగదు చోరీకి ప్రయత్నించి పోలీసులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కాడు. ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లాకు చెందిన వడ్డే కాటమయ్య సైబర్ క్రైమ్ కోర్సుల్లో శిక్షణ పొందేందుకు హైదరాబాద్ వచ్చాడు. ఈ క్రమంలో ఏటీఎంల పనితీరు, భద్రతా వ్యవస్థలపై అవగాహన పెంచుకున్న అతడు, అదే జ్ఞానాన్ని చోరీలకు వినియోగించాలని నిర్ణయించుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. కాపలా లేని ఏటీఎంలను లక్ష్యంగా చేసుకుని నగదు కాజేయాలనే పథకం వేశాడు. ఆదివారం అర్ధరాత్రి తర్వాత మియాపూర్‌లోని ఓ ఏటీఎంలో చోరీకి ప్రయత్నించాడు. ఏటీఎం మెషిన్‌లో ప్రత్యేక పరికరాన్ని అమర్చి నగదు బయటకు రాకుండా అడ్డుకున్నాడు. నగదు తీసుకునేందుకు వచ్చిన కస్టమర్ ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయిందని భావించి వెళ్లిపోతాడని, ఆ తర్వాత పరికరాన్ని తొలగించి నగదు కొట్టేయాలని ప్లాన్ చేశాడు. అయితే అతడి అనుమానాస్పద కదలికలను గమనించిన ఓ వ్యక్తి వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కాటమయ్యను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విచారణలో ఏటీఎం చోరీకి ప్రయత్నించినట్లు అంగీకరించడంతో అతడిని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనలో కాటమయ్యకు మరో యువకుడు సహకరించాడని, అతడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. పరారీ నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టామని వెల్లడించారు. సైబర్ పరిజ్ఞానం సరైన దిశలో ఉపయోగిస్తే ఉపాధికి మార్గమవుతుందని, తప్పుదారి పడితే చట్టపు ఉచ్చులో చిక్కుకోవాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరించారు.

# రెండేళ్లుగా తాగునీటి సమస్య

**వరంగల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట 26వ డివిజన్ ప్రజల నిరసన**



**వరంగల్, 6 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

తమ ప్రాంతంలో రెండేళ్లుగా తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపిస్తూ వరంగల్ నగరంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట 26వ డివిజన్ ప్రజలు ఆందోళనకు దిగారు. అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, _. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తాగునీరు సమయానికి సరఫరా అయ్యేదని గుర్తు చేశారు. అంతేకాదు, అప్పట్లో ఎంజీఎం ఆసుపత్రి సేవలు కూడా మెరుగ్గా ఉండేవని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రూ.2,500 ఆర్థిక సాయం, రూ.4,000 పెన్షన్ ఇస్తామని హామీలు ఇచ్చారని, గెలిచిన తర్వాత మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి సరఫరా పునరుద్ధరణతో పాటు హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని 26వ డివిజన్ వాసులు హెచ్చరించారు.

# తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి కానుక.. కీలక హామీల అమలు

మొదటి పేజీ తరువాయి

నిర్ణయించింది. ఇందుకోసం ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజాపాలన అధికారులను నియమించి, వారి ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అర్హులను ఆయా పథకాల లబ్ధిదారుల జాబితాలో చేర్చనున్నారు. ఇదే విధంగా మున్సిపల్ వార్డుల్లో కూడా ప్రజాపాలన అధికారుల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తారు. గతంలో రేషన్ కార్డు లేకపోవడం లేదా పత్రాల్లో తప్పులు ఉండటం వల్ల పథకాలకు అర్హత సాధించలేకపోయిన వారి సమస్యలను ప్రభుత్వం గుర్తించింది. అందుకే తమ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసింది. ఇటీవల ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను జారీ చేయడంతో, వాటిని పొందిన వారు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులయ్యారు. కొత్త రేషన్ కార్డు పొందిన వారు ఎంపీడీవో కార్యాలయాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ పొందేందుకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కరెంట్ బిల్లులను సమర్పించాల్సి ఉంటుంది. అలాగే మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్ పొందాలంటే ఆధార్ కార్డు, రేషన్ కార్డు, గ్యాస్ పాస్‌బుక్, బ్యాంక్ ఖాతా వివరాలు తప్పనిసరిగా ఇవ్వాలి. అర్హులైన లబ్ధిదారులకు నిధులను నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. సంక్రాంతి కానుకగా తీసుకున్న ఈ నిర్ణయాలు అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమం చేరేలా చేయనున్నాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

# బడా "నేతలే" భూకబ్జాదారులు

మొదటి పేజీ తరువాయి

నగరాన్ని కాపాడుదామన్న సోయి ఎవరికీ లేదన్నారు.పైకి అద్భుతమైన వాగ్దానాలు చేస్తూ కనబడ్డ ఖాళీ స్థలంపై కబ్జా గ్యాంగులను పంపిస్తూ రాత్రికి రాత్రి అక్రమంగా నిర్మాణాలు చేపడుతూ ఉండడం రాత్రికి రాత్రే కబ్జా భూములలో ఏర్పాటు చేసుకున్న నిర్మాణాలను కూల్చివేస్తుండడం సునాయాసంగా జరుగుతుందన్నారు. భూ కబ్జాలు చేసేవానికి అధికార పార్టీ అండ ఉంటే చాలు వాన్నీ ఎవరు ఏమి చేయలేరనే అహంకారం విపరీతంగా పెరిగిపోతుందన్నారు. భూకబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న ప్రభుత్వ అధికారులు పోటీ తత్వాన్ని ప్రదర్శిస్తున్నారు అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ నాయకుల క్యాంపు కార్యాలయాలన్నీ భూ సెటిల్మెంట్లకు అడ్డాలుగా మారిపోయాయన్నారు. వాటితోపాటు పోలీసు అధికారులు కూడా నాయకుల క్యాంపు కార్యాలయాలలో భూ వ్యాపారస్తులతో రహస్య ఒప్పందాలు కుదుర్చుకొని సామాన్యులను భూ హక్కుదారులను పోలీస్ స్టేషన్లోనికి పిలిపిస్తూ పిచ్చిపిచ్చిగా కొడుతూ అక్రమంగా కేసులు కడుతూ భూముల దగ్గరికి పోవద్దంటూ దగ్గరుండి అక్రమ నిర్మాణాలు కట్టిస్తున్నారని రాష్ట్రవ్యాప్తంగా అదే జోరు కొనసాగుతుండడం వింత గోరంగా ఉందన్నారు.సాక్షత్తు రెవెన్యూ మంత్రి కుటుంబ సభ్యులే కబ్జాలకు ఎగబడుతుంటే నాయకులు ప్రజాప్రతినిధులు పార్టీలు మారిన భూకబ్జాదారులు మేము ఏమైనా తక్కువ అంటూ కబ్జాలపై ఎన్నడులేని జోరు పెంచుతున్నారన్నారు.దొంగ పత్రాలు సృష్టించుకోవడం సామాన్యుల భూములపై పడి కబ్జాలు చేయడం ప్రతి నాయకుడి దగ్గర ఒక దొంగల భూకబ్జాముఠా తయారైందని ఆ ముఠా వల్ల సాధారణ ప్రజలు భయంకరమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. భూకబ్జాదారులు చూపించే కబ్జా పత్రాలకు పోలీస్ స్టేషన్ నుండి మొదలుకొని మున్సిపల్ మొదలుకొని రెవెన్యూ మొదలుకొని రాజకీయ నాయకులు అండదండలు మొదలుకొని చివరకు న్యాయస్థానాలు కూడా మెండైన అండదండలు అందిస్తున్నారని వాటి వల్ల కరుడుగట్టిన భూకబ్జాదారులు మరింత రెచ్చిపోతున్నారు తప్ప ఏమాత్రం తగ్గడం లేదన్నారు.పేదవాడు ప్రశ్నించలేక,తిరిగి అడగలేక పోలీసులు కొట్టే దెబ్బలకు కట్టే కేసులకు మున్సిపల్ అధికారులు వేధించే వేధింపులకు రెవెన్యూ అధికారులు రికార్డులను మార్చే పరిస్థితిలను చూసి తట్టుకోలేక న్యాయస్థానాకు పేదవాడు ఎన్ని ఆధారాలు చూపించిన పట్టించుకోకుండా భూకబ్జాదారులకు సహకారమైన ఉత్తర్వులను అందిస్తుండడం వల్ల సాధారణ ప్రజలు బ్రతకాలో చావాలో ఏం తోచక మౌనంగా ఉంటున్నారన్నారు. న్యాయస్థానాలలో ప్రస్తుతం జరుగుతున్న కేసుల పరంపరను పరిశీలిస్తుంటే కేసులో తీర్పులు ఏకపక్షంగా వెలువడుతున్నాయని రాష్ట్రవ్యాప్తంగా విపరీతమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు.వేల కోట్లు సంపాదించుకునే వేటలో ప్రధాన నాయకులు అందరూ ఎంచుకున్న ఏకైక మార్గం భూకబ్జాలే అన్నారు.నేతల కొడుకులు ప్రధాన అనుచరులు దినసరి కార్యక్రమంలో భాగంగా కబ్జాలే కబ్జాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.సాధారణ ప్రజల తరఫున వాళ్ళ భూహక్కుల తరఫున పోరాడేవాళ్లు చిత్రవధ అనుభవిస్తున్నారని వాళ్లను సమాజ ద్రోహులుగా ముద్రవేసే ప్రయత్నాలు పోలీస్ రెవెన్యూ మున్సిపల్ శాఖలు చేస్తున్నారన్నారు.పోలీసులచే కేసులు పెట్టించుడు సామాన్యులను వేధించడం భూకబ్జా నిర్వాహణలో మొట్టమొదటి చర్యగా సాగుతుందన్నారు.కబ్జాదారులంతా ప్రభుత్వాలకు అనువైన వ్యక్తులుగానే కొనసాగుతున్నారని విమర్శించారు.రాజకీయ నాయకుల తోడ్పాటు అధికారుల సహకారం కబ్జాదారులకు ఉన్నతమైన బలాన్ని తెచ్చిపెడుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సమస్యలను పరిగణలోనికి తీసుకొని అసెంబ్లీలో చర్చావేదికను ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం భూ కబ్జాలపై ఎందుకు చర్చ వేదికను పెట్టడం లేదన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కబ్జాలు చేయడానికి భూమి దొరికితే చాలు అనే స్థాయికి భూకబ్జాలు పెరిగిపోయాయి అన్నారు.ఎవ్వని గోల వాడిది అనే విధంగా అందరూ చూపు భూకబ్జాల వైపు మళ్లడం పోలీసులను పెట్టించుకుంటూ కబ్జాలు చేస్తుండడం కొత్తరకమైన పాలనగా కొత్త రకమైన ప్యాషన్ గా మారిపోయింది అన్నారు.భూ రికార్డులను మార్చడంలో ఆరితేరిపోతున్న కరుడుగట్టిన భూకబ్జాదారులు సాదారన ప్రజలను చావు దెబ్బ కొట్టే విధంగా వాళ్ళ హక్కులను కాలరాస్తూ వాళ్ల భూములను కాలరాస్తూ వాళ్ల జీవితాలను కాలరాస్తూ వాళ్ల తరాల తరాలను కాలరాసే విధంగా వాళ్ళ కుండబడిన స్థిరాస్తులను మింగేస్తూ భూ కబ్జారా రాజులుగా వెలుగొందుతున్నారు అన్నారు. సాదారణ ప్రజల మాటలు వినని ప్రభుత్వ అధికారులు భూకబ్జాదారులను మాత్రం అక్కున చేర్చుకుని ఆదుకుంటున్నారని ప్రత్యక్ష హెచ్చరికలు జారీ చేశారు.తెలంగాణ రాష్ట్రం ఉద్యమాలకు నిలయం,తెలంగాణ రాష్ట్రం పోరాటాలకు _రటం,తెలంగాణ రాష్ట్రం ధైర్యసహసాలకు మారుపేరు, ఇలా ఎన్నో ప్రతిరూపాలకు కేంద్రబిందువైన తెలంగాణ రాష్ట్రంను భూకబ్జాలు వెంటాడుతున్నాయని వాటి వల్ల సాధన ప్రజలు మాత్రమే నలిగిపోతున్నారని ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు.కబ్జాలు నియంత్రించలేని ప్రభుత్వ పెద్దలు పేదలకు అండగా నిలుస్తామని మాట్లాడడం వికారంగా ఉందన్నారు.సామాన్యుల పనులు అనేసరికి సంవత్సరాల తరబడి తిప్పుకుంటూ వేధిస్తున్న ప్రభుత్వ అధికారులు భూకబ్జాదారులకు మాత్రం రాజ మర్యాదలు చేస్తూ సహకరిస్తున్నారన్నారు.మనసు చంపుకొని మానవత్వం చంపుకొని పైస సంపాదన కోసం ఉద్యోగం చేయడం ప్రభుత్వ అధికారులు నిజాయితీగా భావిస్తున్నారని.వాటికి తోడుగా అక్రమంగా ఆస్తులు సంపాదించుకోవాలనే దుర్మార్గపు ఆలోచనతో సాధారణ ప్రజల జీవితాలను శాసిస్తున్న భూకబ్జాదారుల భరతం పట్టే చట్టం రాకపోతే తెలంగాణ రాష్ట్రం తెలంగాణ ఉనికి అధోగతి పాలుకాక తప్పదు అన్నారు.ప్రభుత్వ నాయకులే వాళ్ల అనుచరులతో కబ్జాలు చేయిస్తుంటే సాధారణ ప్రజల హక్కులకు రక్షణ కల్పించే బాధ్యత ఎవరు తీసుకోవాలన్నారు.నాయకులు నటిస్తున్నారో భూ కబ్జాల కోసం పాటుపడుతున్నారో పేదలవైపు నిలుస్తున్నారో ప్రస్తుత రాష్ట్రంలో నాయకుల ఆత్మగౌరవం అమ్ముడుపోయే స్థాయికి దిగజారిందన్నారు.పైస సంపాద లేనోడు వందల వేల కోట్లకు పరిగెత్తుతున్నాడు అంటే దానికి ప్రధాన కారణం భూ కబ్జాలేనని ప్రత్యక్షంగా హెచ్చరించారు.

# విద్యాసంస్థ అధినేత కీచకపర్వం

**పదో తరగతి విద్యార్థినిపై అఘాయిత్యం**

**జగద్గిరిగుట్టలోని 'నిస్సీ స్వాతి' స్కూల్‌లో దారుణం**

**అదనపు తరగతుల పేరిట గదికి పిలిపించుకుని ప్రధానోపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన**

**నిందితుడు విజయ్‌కుమార్‌కు దేహశుద్ధి చేసిన విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు**

**నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**హైదఅబశ్రీశ్రీరాబాద్, జై భీమ్ న్యూస్**

సమాజానికి దిశానిర్దేశం చేయాల్సిన విద్యాసంస్థ అధినేతే కీచకుడిగా మారిన ఘటన హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్టలో కలకలం రేపింది. పదో తరగతి చదువుతున్న ఓ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ప్రైవేట్ పాఠశాల యజమానిని పోలీసులు అరెస్ట్ చేశారు. చంద్రగిరినగర్‌లోని 'నిస్సీ స్వాతి' ప్రైవేట్ పాఠశాల నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్, అదనపు తరగతుల సాకుతో ఓ విద్యార్థినిని పాఠశాల భవనంపైనే ఉన్న తన నివాసానికి పిలిపించుకునేవాడు. అక్కడ సదరు బాలికతో ఇంటి పనులు చేయించుకోవడమే కాకుండా, ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధింపులకు గురిచేసేవాడు. కొన్ని రోజులుగా బాలిక ప్రవర్తనలో మార్పును గమనించిన తల్లిదండ్రులు ఆరా తీయగా, ప్రధానోపాధ్యాయుడి అకృత్యం వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు, బంధువులతో పాటు విద్యార్థి సంఘాల నేతలు మంగళవారం పాఠశాల వద్దకు చేరుకుని నిరసనకు దిగారు. ఘటనపై విజయ్‌కుమార్‌ను నిలదీయగా పొంతనలేని సమాధానాలు చెప్పడంతో ఆందోళనకారులు అతడికి దేహశుద్ధి చేశారు. సమాచారం అందిన వెంటనే సీఐ వెంకటేశం ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారుల తనిఖీలు లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. దీనిపై స్థానిక ఎంఈవో జెమినీ కుమారి స్పందిస్తూ.. ఈ ఉదంతాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీస్కుళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కోనసీమలో ఓఎన్జీసీ గ్యాస్ బ్లోఅవుట్...

**ఇంకా అదుపులోకి రాని మంటలు**

**కోనసీమ, జై భీమ్ న్యూస్**

కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలోని ఓఎన్‌జీసీ బావిలో చెలరేగిన మంటలు రెండో రోజు కూడా అదుపులోకి రాలేదు. సోమవారం మధ్యాహ్నం మోరి-5 బావిలో రిపేర్ పనులు చేస్తుండగా అధిక పీడనంతో గ్యాస్, ముడి చమురు బయటకు చిమ్మి ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనతో సమీప గ్రామాల్లో భయాందోళన వాతావరణం నెలకొంది. ఓఎన్‌జీసీ సాంకేతిక నిపుణులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అంతర్జాతీయ నిపుణుల సహాయం కూడా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రమాద స్థలాన్ని పూర్తిగా ఆధీనంలోకి తీసుకుని, బావిని చల్లబరిచే పనులు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతానికి నీరు, మట్టితో మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. అధికారులు రెండు లారీల్లో కూలెంట్ ను తీసుకువస్తున్నారు. దీని సాయంతో మంటలు ఆర్పడంలో పురోగతి కనిపిస్తుందని భావిస్తున్నారు. కోనసీమ జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా ఘటనా స్థలంలోనే ఉండి పరిస్థితిని పర్యవేక్షస్తున్నారు. ముందుజాగ్రత్త చర్యగా ఇరుసుమండ, మోరి గ్రామాలకు చెందిన సుమారు 500 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. వారికి భోజనం, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన అమలాపురం ఎంపీ గంటి హరీశ్ బాలయోగి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షస్తున్నారని చెప్పారు. బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ఈస్ట్ జోన్ డీసీపీని మర్యాదపూర్వకంగా కలసిన డాక్టర్ బరిగెల శివ**



**హైద్రాబాద్, 6 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

నూతన సంవత్సర శుభసందర్భంగా డాక్టర్ బరిగెల శివ, జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్, హైదరాబాద్ నగర ఈస్ట్ జోన్ డీసీపీ అయిన డాక్టర్ బాలస్వామి (ఐపీఎస్)ని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ మాట్లాడుతూ, నూతన సంవత్సరం సమాజానికి శాంతి, సమానత్వం, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాలు, యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు సామాజిక సంస్థల పాత్ర కీలకమని పేర్కొన్నారు. దీనికి స్పందించిన ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి ఐపీఎస్, సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీసు శాఖ పని చేస్తున్నదని తెలిపారు. సామాజిక న్యాయం, విద్య, ఆరోగ్యం, యువత అభివృద్ధి వంటి అంశాల్లో స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేయడానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా సమాజ న్యాయం, విద్యా ప్రగతి, ప్రజారోగ్యం, యువత సాధికారత అంశాలపై విస్తృతంగా చర్చించారు. యువతను తప్పుదారుల నుంచి దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు, విద్యా ప్రోత్సాహం, ఆరోగ్య శిబిరాలు వంటి కార్యక్రమాలను సంయుక్తంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఇద్దరూ అభిప్రాయపడ్డారు. అలాగే, నగరంలో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, పోలీస్‌ఉప్రజల మధ్య విశ్వాసం పెరిగితేనే సమాజం ముందుకు సాగుతుందని ఈ భేటీలో ప్రస్తావన వచ్చింది. జై భీమ్ సంస్థల ద్వారా సామాజిక బాధ్యతతో చేపడుతున్న కార్యక్రమాలకు పోలీస్ శాఖ సహకారం కొనసాగుతుందని డీసీపీ భరోసా ఇచ్చారు. ఈ మర్యాదపూర్వక భేటీ నూతన సంవత్సరంలో సమాజ హితానికి మరింత సమన్వయంతో పనిచేయాలనే సంకల్పాన్ని బలపరిచిందని, ప్రజా సంక్షమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఇద్దరూ స్పష్టం చేశారు.

# కేయూ ఆధ్వర్యంలో ఎన్.ఈ.పి. ఓరియంటేషన్ సెన్సిటైజేషన్ ప్రోగ్రాం

**హన్మకొండ, 6 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల జనవరి 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 5.00 గంటల నుంచి 8.15 గంటల వరకు జూమ్ వేదికగా "ఎన్.ఈ.పి. ఓరియంటేషన్ అండ్ సెన్సిటైజేషన్ ప్రోగ్రాం" ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఢిల్లీ యూనివర్సిటీ అనుబంధ కళాశాల ఎస్.జి.టి.బి కళాశాల కోర్ టీమ్‌తో కలిసి, కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ విభాగ ఆచార్యులు డాక్టర్ బి. నాగరాజు, డాక్టర్ షాయేదా సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి నిపుణులు పాల్గొని ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్, స్కిల్ డెవలప్మెంట్, రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్, అకాడమిక్ లీడర్షిప్, గవర్నెన్స్ అండ్ మేనేజ్‌మెంట్, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసీటీ), హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ సొసైటీ వంటి ముఖ్యమైన అంశాలపై విశ్వవిద్యాలయ బోధనా సిబ్బందికి విస్తృత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆసక్తి ఉన్న బోధనా సిబ్బంది తమ



పేర్లను ముందుగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. దీనికి సంబంధించిన గోడపత్రికను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అవిష్కరించినట్లు డాక్టర్ బి. నాగరాజు, డాక్టర్ షాయేదా ఒక ప్రకటనలో వెల్లడించారు. కార్యక్రమానికి సంబంధించిన మరిన్ని వివరాలు కాకతీయ విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## స్పృహ తప్పి రోడ్డుపై పడి ఉన్న మహిళను హాస్పిటల్‌కు తరలించిన ఇంతేజార్ గంజ్ పోలీసులు



**వరంగల్, 6 జనవరి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

మానవతా దృక్పథనికి నిదర్శనంగా ఇంతేజార్ గంజ్ పోలీసులు మరోసారి నిలిచారు. నిన్న రాత్రి మండి బజార్ ప్రాంతంలో గౌసియా బేగం అనే మహిళ తన మూడు సంవత్సరాల చిన్నారితో వెళ్తుండగా, లో బీపీ కారణంగా అకస్మాత్తుగా స్పృహ తప్పి రోడ్డుపై పడిపోయింది. అదే సమయంలో ఆ ప్రాంతంలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్కు చెందిన ఎస్ఐ వెంకటేశ్వర్లు పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి ఆలస్యం చేయకుండా సదరు మహిళను పోలీస్ వాహనంలో సమీపంలోని ఎంజియం (ఉస్మానియా జనరల్ హాస్పిటల్)కు తరలించి తక్షణ వైద్య చికిత్స అందించారు. మహిళకు చికిత్స అందుతున్న సమయంలోనే పోలీసులు ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, పూర్తి వివరాలు తెలియజేశారు. సకాలంలో పోలీసులు స్పందించడంతో మహిళకు ఎటువంటి ప్రాణాపాయం కలగకుండా రక్షణ లభించిందని స్థానికులు ప్రశంసించారు. ప్రజల రక్షణే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న ఇంతేజార్ గంజ్ పోలీసుల సేవాభావం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## ఎం.బి.ఎ - ఎం.కాం విద్యార్థుల కోసం ఇంటర్ కాలేజీ పోస్టర్ ఫెస్టివల్



**హన్మకొండ, 6 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఎం.బి.ఎ / ఎం.కాం విద్యార్థుల కోసం జనవరి 21వ తేదీ ఉదయం 10.00 గంటల నుండి విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న "ఇంటర్ కాలేజీ పోస్టర్ ఫెస్టివల్ కు సంబంధించిన గోడపత్రికను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. అమరావేణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని ఎం.బి.ఎ / ఎం.కాం విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వ్యాపారం, వాణిజ్యం, వర్తకం, నిర్వహణ, టెక్నాలజీ రంగాలలో జరుగుతున్న తాజా మార్పులు ఇతివృత్తంగా పోస్టర్లు రూపొందించాలని సూచించారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను జనవరి 17వ తేదీలోపు నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన మరిన్ని వివరాలను విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ ṇṇṇ.ౡశ్ఃఋఇ.ఖఝ లో చూడవచ్చని పేర్కొన్నారు. ఈ గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో డీన్ ఆచార్య రాజేందర్ కట్ల, ఆచార్య పి. వరలక్ష్మి, డాక్టర్ ఫణీంద్ర కుమార్, డాక్టర్ ప్రగతి, సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ పృథ్వీరాజు వల్లాల, వాసు తదితరులు పాల్గొన్నారు.

## కేయూలో 'తెలంగాణా చరిత్రలో ప్రజా ఉద్యమాలు (1969-2025)'పై వక్తృత్వం, వ్యాసరచన పోటీలు

**హన్మకొండ, 6 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**




కాకతీయ విశ్వవిద్యాలయం స్టూడెంట్ అఫైర్స్ విభాగం, తెలుగు విభాగం సంయుక్త ఆధ్వర్యంలో "తెలంగాణా చరిత్రలో ప్రజా ఉద్యమాలు (1969ఉ2025)" అనే అంశంపై వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఆచార్య మామిడాల ఇస్త్రారి మరియు తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఎం. లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు జనవరి 7వ తేదీ (బుధవారం) ఉదయం 10.00 గంటల నుండి 12.00 గంటల వరకు విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో నిర్వహించనున్నారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను స్టూడెంట్ అఫైర్స్ విభాగం లేదా తెలుగు విభాగంఅబశ్రీశ్రీలో నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పోటీల అనంతరం ముగింపు కార్యక్రమం, బహుమతుల ప్రదాన కార్యక్రమం అదే రోజు మధ్యాహ్నం 12.00 గంటల నుండి సెనెట్ హాల్‌లో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి హాజరవుతారని, అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా తెలంగాణ రాష్ట్ర పూర్వపు బి.సి. కమిషన్ చైర్మన్ బి.ఎస్. రాములు పాల్గొంటారని నిర్వాహకులు వెల్లడించారు.

## ఏబీవీపీ తెలంగాణ స్టేట్ యూనివర్సిటీల కో-కన్వీనర్‌గా మేకల జ్ఞానేశ్వర్ నియామకం




**హన్మకొండ, 6 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉ ఏబీవీపీ) తెలంగాణ స్టేట్ యూనివర్సిటీల కో-కన్వీనర్‌గా మేకల జ్ఞానేశ్వర్‌ను ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రావుల కృష్ణ ప్రకటించారు. ప్రస్తుతం జ్ఞానేశ్వర్ కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. హనుమకొండ జిల్లా చీకురాయి గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్ కుమారుడైన జ్ఞానేశ్వర్, ఈ నెల శంషాబాద్‌లో నిర్వహించిన ఏబీవీపీ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఎన్నుకున్న నూతన కార్యవర్గంలో తెలంగాణ స్టేట్ యూనివర్సిటీల కో-కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ, జ్ఞానేశ్వర్ ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీలో ఎం.ఏ. జర్నలిజం రెండో సంవత్సరం చదువుతున్నారని తెలిపారు. నియామకంపై స్పందించిన మేకల జ్ఞానేశ్వర్, తనపై నమ్మకంతో రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన ఏబీవీపీ రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యారంగం, యూనివర్సిటీలకు సంబంధించిన సమస్యలపై నిరంతరం పోరాడుతూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.


## రాజనీతి శాస్త్ర విభాగంలో లోకిని శ్రీనివాస్‌కు డాక్టరేట్

**హన్మకొండ, 6 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**



కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధకుడు లోకిని శ్రీనివాస్ డాక్టరేట్‌ను సాధించారు. "ఖమ్మం జిల్లాలో గిరిజన మహిళ సాధికారత ఉ ఒక అధ్యయనం" అనే అంశంపై ఆయన చేసిన వివరణాత్మక పరిశోధనకుగాను కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించినట్లు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ తెలిపారు. ఈ పరిశోధనను కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ జి. వీరన్న పర్యవేక్షణలో లోకిని శ్రీనివాస్ విజయవంతంగా పూర్తి చేశారు. పరిశోధన కాలంలో ఆయన పలు జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని పరిశోధన పత్రాలను సమర్పించారు. అదేవిధంగా మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా కేయూ జేఏసీ నిర్వహించిన మహా పాదయాత్రలో లోకిని శ్రీనివాస్ క్రియాశీలకంగా పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, ఇందుర్తి గ్రామానికి చెందిన లోకిని శ్రీనివాస్ డాక్టరేట్ సాధించడంపై యూనివర్సిటీ ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు, బంధుమిత్రులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## శ్రీ మేడారం సమ్మక్కఉసారక్క మహా జాతర-2026కు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ఆహ్వానం



**హైదరాబాద్, 6 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్‌లోని హైదరాబాద్ అసెంబ్లీ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క), ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న శ్రీ మేడారం సమ్మక్కఉసారక్క మహా జాతర2026కు హాజరుకావాల్సిందిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు గారికి అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా జాతర నిర్వహణకు ప్రభుత్వం తీసుకుంటున్న ఏర్పాట్లు, భక్తులకు కల్పించనున్న సౌకర్యాలపై సంక్షిప్తంగా చర్చ జరిగినట్లు సమాచారం. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మేడారం మహా జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే నేపథ్యంలో, విజయవంతమైన నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## కాకతీయ విశ్వవిద్యాలయ 2026 డైరి, క్యాలెండర్ ఆవిష్కరణ



**హన్మకొండ, 6 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం 2026 సంవత్సరానికి సంబంధించిన డైరి, క్యాలెండర్‌ను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి మరియు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యు.జి.సి. కోఆర్డినేటర్ ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ మరియు ఇంచార్జ్ ఫైనాన్సు ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ హబీబుద్దీన్, డిప్యూటీ రిజిస్ట్రార్ మరియు పబ్లికేషన్ సెల్ సంచాలకులు డాక్టర్ ఎం. నరసింహ రావు, డిప్యూటీ రిజిస్ట్రార్ పంజాల శ్రీధర్, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ పరిపాలన, అకాడమిక్ కార్యకలాపాలకు 2026 డైరి, క్యాలెండర్ ఎంతో ఉపయోగకరంగా ఉండనుందని అధికారులు తెలిపారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇవి దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టాలి : విసికే డిమాండ్

**హన్మకొండ, 6 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, మంగళవారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని చౌరస్తాలో విసికే విముక్త చిరుతల పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను గళమెత్తారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంబాల అనిల్ కుమార్, విసికే విముక్త చిరుతల పార్టీ యూత్ విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, మీడియాతో మాట్లాడుతూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం జూనియర్ కాలేజ్ విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం ద్వారా విద్యార్థులను మోసం చేసిందని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తలుచుకుంటే విద్యార్థులకు న్యాయం చేయడం సాధ్యమేనని, ముఖ్యంగా రేవంత్ రెడ్డి తక్షణ నిర్ణయం తీసుకుంటే జూనియర్ కాలేజ్ విద్యార్థుల భవిష్యత్తు మారుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తే పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు చదువులో ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం అమలుతో విద్యార్థుల హాజరు పెరుగుతుందని, డ్రాప్‌అవుట్లు తగ్గుతాయని, విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయన వివరించారు. ఈ పథకం అమలయితే జూనియర్ కాలేజ్ విద్యార్థులకు న్యాయం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చరిత్రలో నిలుస్తుందని అంబాల అనిల్ కుమార్ స్పష్టం చేశారు. అలాగే విసికే హనుమకొండ జిల్లా అధ్యక్షులు రామ్, విసికే విముక్త చిరుతల పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కన్నల రవి కూడా ఈ ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రులు, వివిధ జిల్లాల ఎమ్మెల్యేలు వెంటనే స్పందించి ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు, విద్యార్థి నాయకులు మేకల కార్తీక్, బూరం ప్రశాంత్, మేకల హరీష్, జన్నారపు రంజిత్ తదితరులు పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని, తమ భవిష్యత్తు కోసం మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాల్సిందేనని నినాదాలు చేశారు. విద్యార్థుల సంక్షమం కోసం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని విసికే నాయకులు హెచ్చరించారు.




## మహిళలకు విద్య దేవత సావిత్రిబాయి పూలే - ఉషాబాయి బన్సుడే



**బీదర్ జిల్లా ( కర్ణాటక ) జై భీమ్ న్యూస్ :**

శనివారం రోజు సాయంత్రం 5 గంటలకు ఇంటింటికి అంబేద్కర్ ప్రచారం కమిటీ బీదర్ అధ్యయంలో అక్షరాల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతిని బీదర్‌లోని ఒక ప్రైవేట్ హెూటల్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీ జీపీ ఉపాధ్యక్షురాలు ఉషాబాయి బన్సుడే సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతదేశంలోని దోపిడీకి గురైన, వెనుకబడిన మరియు దళిత మహిళలకు సావిత్రిబాయి పూలే విద్య దేవత అని ఆమె అన్నారు. నేడు విద్యాపరంగా సాధిస్తున్న ప్రతి బాలిక సావిత్రిబాయి పూలే రుణాన్ని గుర్తుంచుకోవాలి మరియు ఆమె పెట్టిన విద్యా విప్లవానికి నాయకత్వం వహించాలి అని అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ అంబేద్కర్ ప్రచార మహిళా కమిటీ అధిపతులు నందమ్మ కుండే, సోన్నమ్మ కస్తూరే, శేషికల కాంబాలే, ప్రచార జిల్లా యువజన అధ్యక్షుడు ప్రకాష్ రావణ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ సురేష్ లాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేయూ విద్యార్థి జేఏసీ నాయకులు



**హన్మకొండ, 6 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీలో సోషల్ సైన్స్ డీన్, ఎస్‌డీఎల్‌సీ డైరెక్టర్, ఎకనామిక్స్ విభాగాధిపతి అయిన ప్రొఫెసర్ సురేష్ లాల్ జన్మదిన వేడుకలను కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థి జేఏసీ చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్ నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, ప్రొఫెసర్ సురేష్ లాల్‌ను శాలువాతో సన్మానించి, పూల మొక్కను బహూకరించి విద్యార్థులు తమ గౌరవాభిమానాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రాంగణం ఆత్మీయ వాతావరణంతో ఉత్సాహంగా మారింది. తదనంతరం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ, కాకతీయ యూనివర్సిటీలో ప్రొఫెసర్ సురేష్ లాల్ అందిస్తున్న సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షంచారు. విద్యార్థుల పక్షన నిరంతరం నిలబడి, వారి సంక్షమం, విద్యా అభివృద్ధి, బంగారు భవిష్యత్తు కోసం మార్గదర్శనం చేస్తున్న గురువుగా ఆయన సేవలు అనన్యసాధారణమని కొనియాడారు. భగవంతుడు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించి, ఇంకా ఎన్నో సంవత్సరాలు విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే అవకాశాన్ని ఇవ్వాలని ఆకాంక్షంచారు. ముఖ్యంగా పరిశోధక విద్యార్థుల అభివృద్ధి, నూతన పరిశోధనలకు ప్రోత్సాహం, సమాజ సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకున్న అకడమిక్ దృక్పథం వంటి అంశాల్లో ప్రొఫెసర్ సురేష్ లాల్ మరింత ముందుకు సాగాలని, విద్యా రంగంలో కొత్త మార్గాలు తెరవాలని విద్యార్థుల పక్షన ఆకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థుల తరపున, అలాగే సమస్త విద్యార్థుల తరపున ఆయనకు మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి జెట్టి రాజేందర్, విద్యార్థి జేఏసీ నాయకులు కందికొండ తిరుపతి, కేతపాక ప్రసాద్, కళ్లేపల్లి ప్రశాంత్, బోస్కా నాగరాజు, అరవింద్ నరేష్, నిమనగోటి రాములు తదితరులు పాల్గొని, ప్రొఫెసర్ సురేష్ లాల్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గురుఉశిష్యుల మధ్య ఉన్న అనుబంధం మరింత బలపడిందని, విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలన్న సంకల్పం స్పష్టంగా వ్యక్తమైందని పాల్గొన్నవారు పేర్కొన్నారు.

## దామెరలో ఆర్‌ఎంపీ డాక్టర్ పేరుతో ఇల్లీగల్ దందా

### డ్రగ్ ఇన్‌స్పెక్టర్ దాడుల్లో వెలుగులోకి

**హన్మకొండ, 6 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో ఆర్‌ఎంపీ డాక్టర్‌గా చలామణి అవుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అక్రమ వైద్య దందా ఎట్టకేలకు డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడుల్లో బయటపడింది. పక్కా సమాచారంతో దామెర గ్రామంలో తనిఖీలు నిర్వహించిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ అక్రమంగా మందులు విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే, దామెర గ్రామానికి చెందిన స్వర్గం సతీష్ ఆర్‌ఎంపీ డాక్టర్‌గా వ్యవహరిస్తూ ఇదే వృత్తిగా చేసుకొని కోట్లకు పడగలెత్తాలనే ఆశతో ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టినట్లు అధికారులు తెలిపారు. సతీష్ పదవ తరగతి వరకు మాత్రమే చదివినట్లు సమాచారం. గతంలో ఒక సీనియర్ ఆర్‌ఎంపీ డాక్టర్ వద్ద కొంతకాలం శిక్షణ తీసుకున్న అనంతరం, తాను ఎండీ ఫిజీషియన్ లేదా సర్జన్ స్థాయిలో వైద్యం చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటూ గ్రామ ప్రజలను మోసం చేసినట్లు వెల్లడైంది. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీల్లో, నిందితుడి ఇంట్లోనే క్లినిక్ నిర్వహిస్తూ లైసెన్సు లేకుండా సుమారు 30 రకాల మందులను నిల్వ ఉంచి, దాదాపు రూ.50 వేల విలువైన మందులను అక్రమంగా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. మందుల నిల్వ, బిల్లులు, రిజిస్టర్లు లేకపోవడంతో ఇవన్నీ చట్టవిరుద్ధమేనని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఘటనపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ ఉ సెక్షన్ 18(సి) కింద కేసు నమోదు చేసి, నిందితుడిని కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. ఇలాంటి అక్రమ వైద్యాలపై కఠిన చర్యలు తప్పవని, ప్రజలు కూడా అర్హతలేని వ్యక్తుల వద్ద చికిత్స పొందకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన హెచ్చరించారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి అక్రమంగా వైద్యం చేసే వారిపై నిఘా మరింత పెంచుతామని డ్రగ్ కంట్రోల్ అధికారులు తెలిపారు.

## ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి తప్పిదాలు ఉండకూడదు.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు, 6 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

పోర్పట్లులేని తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో పురపాలక తుది ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ కు సంబంధించి అభ్యంతరాల పై చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా స్వచ్ఛత ఖచ్చితత్వం ప్రజాస్వామ్యానికి కీలకమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా, అర్హత లేని పేర్లు తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపుల పై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని, ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జనగాం సంపత్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులకు కేవైసీ తప్పనిసరి

### సబ్సిడీ, సిలిండర్ బుకింగ్‌కు అంతరాయం లేకుండా పూర్తి చేయాలని సూచన



**హైద్రాబాద్/న్యూఢిల్లీ, 6 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

ఎల్పీజీ గ్యాస్ వినియోగదారులు సబ్సిడీ పొందడంలో లేదా గ్యాస్ సిలిండర్ బుకింగ్‌లో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండాలంటే కేవైసీ (కేవైసి) తప్పనిసరిగా పూర్తి చేయాల్సిందే అని గ్యాస్ సంస్థలు స్పష్టం చేశాయి. సబ్సిడీ దుర్వినియోగాన్ని అరికట్టడం, నకిలీ గ్యాస్ కనెక్షన్లను గుర్తించి తొలగించడమే లక్ష్యంగా కేంద్ర పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని ఎల్పీజీ వినియోగదారులు తమ వివరాలను ధృవీకరించుకోవాలని సూచించారు. గ్యాస్ వినియోగదారులు తమ సమీప గ్యాస్ ఏజెన్సీని సంప్రదించడం ద్వారా లేదా సంబంధిత ఆన్‌లైన్ యాప్‌లు, పోర్టళ్ల ద్వారా కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకు ఆధార్ కార్డు వివరాలు, అవసరమైన చోట బయోమెట్రిక్ ధృవీకరణ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కేవైసీ పూర్తి చేయని వినియోగదారులకు భవిష్యత్తులో గ్యాస్ సబ్సిడీ నిలిపివేత, సిలిండర్ బుకింగ్‌లో ఆలస్యం లేదా సేవల్లో అంతరాయం కలగవచ్చని అధికారులు హెచ్చరించారు. కావున ప్రతి ఎల్పీజీ వినియోగదారు తక్షణమే కేవైసీ పూర్తి చేసుకోవాలని గ్యాస్ సంస్థలు విజ్ఞప్తి చేశాయి.

## తెలంగాణలో రైతుల ఆవేదన..

### కేసీఆర్ పాలనలో భరోసా రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అనిశ్చితి?

**హైద్రాబాద్, 6 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్రంలో రైతుల పరిస్థితిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. గతంలో కేసీఆర్ పాలనలో వ్యవసాయం కేంద్రంగా ప్రభుత్వ విధానాలు అమలయ్యాయని రైతులు గుర్తు చేస్తున్నారు. అప్పట్లో రైతుబంధు పథకం సమయానికి రైతుల ఖాతాల్లో జమయ్యేదని, అలాగే యూరియా వంటి ఎరువులు పొలం దగ్గరికే అందుబాటులో ఉండేవని వారు చెబుతున్నారు. దీంతో రైతులకు సాగుపై నమ్మకం పెరిగి, వ్యవసాయ కాలంలో అనిశ్చితి చాలా వరకు తగ్గేదని పేర్కొంటున్నారు. కానీ ప్రస్తుతం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వంలో పరిస్థితి పూర్తిగా మారిందని రైతులు ఆరోపిస్తున్నారు. వారి వాదన ప్రకారం రైతుబంధు పథకం అమలులో కనిపించడంలేదు, యూరియా కొరత తీవ్రంగా ఉంది, హామీల గురించి ప్రశ్నిస్తే “అప్పులు చేసినం, పైసలు లేవు” అన్న సమాధానాలే వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలు రైతుల అవసరాలను పట్టించుకోకుండా, ఇష్టం వచ్చినట్లుగా తీసుకుంటున్నారని పలువురు రైతు సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా సాగు సీజన్ మధ్యలో ఇలాంటి పరిస్థితులు రైతులను తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురిచేస్తున్నాయని వారు చెబుతున్నారు. రైతుల మాటల్లో చెప్పాలంటే, హామీలు అమలు చేయడానికి సమయం లేదని చెప్పే ప్రభుత్వం, మరోవైపు వంద కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఫుట్‌బాల్ వంటి ఈవెంట్లకు ప్రాధాన్యం ఇస్తోందన్న భావన గ్రామీణ ప్రాంతాల్లో బలంగా వినిపిస్తోంది. ఇది ప్రభుత్వ ప్రాధాన్యతలపై పెద్ద ఎత్తున ప్రశ్నలు లేవనెత్తుతోందని రైతులు అంటున్నారు. మొత్తంగా చూస్తే, కేసీఆర్ పాలనలో వ్యవసాయం ప్రభుత్వ విధానాల కేంద్రబిందువుగా ఉండేదని, ఇప్పుడైతే ఎన్నికల హామీల అమలే అనుమానంగా మారిందన్న ఆవేదన రైతుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పరిస్థితిపై ప్రభుత్వం వెంటనే స్పందించి, రైతు సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ టి.లక్ష్మణ్ రావుకు ఘన నివాళులు

**హన్మకొండ, 6 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**



పత్రికా రంగంలో మఫిషియల్ ఎడిటర్‌గా, అసిస్టెంట్ ఎడిటర్‌గా విశిష్ట సేవలందించి గ్రామీణ జర్నలిజానికి ప్రాణం పోసిన సీనియర్ జర్నలిస్ట్ టి.. లక్ష్మణ్ రావు మృతిపట్ల ఉమ్మడి వరంగల్ జిల్లా జర్నలిస్టులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో లక్ష్మణ్ రావు వెల్ విషర్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సమావేశంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. యూనియన్లకు అతీతంగా నిర్వహించిన ఈ సంతాప సమావేశానికి డెస్క్ జర్నలిస్టులు, వివిధ ఛానళ్లుఉపత్రికల స్టాఫ్ రిపోర్టర్లు, ఫొటో జర్నలిస్టులు, డిజైనర్లు, లేఅవుట్ ఆర్టిస్టులు, గ్రామీణ విలేకరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో మాట్లాడిన వక్తలు లక్ష్మణ్ రావు వృత్తిపరమైన అంకితభావం, జర్నలిజం పట్ల ఆయనకున్న మక్కువను ప్రత్యేకంగా కొనియాడారు. ముఖ్యంగా గ్రామీణ జర్నలిస్టులను ప్రోత్సహిస్తూ వారి ఎదుగుదలకు మార్గనిర్దేశం చేసిన తీరు స్మరణీయమని పేర్కొన్నారు. మానవీయ కోణంతో కథనాలు రూపొందిస్తూ గ్రామీణ ప్రజల జీవన సమస్యలను వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టుగా, తెలుగు రాష్ట్రాల ప్రజల జీవితాలను ప్రతిబింబించే అనేక కథనాలకు సంచలనాత్మక శీర్షికలు అందించిన వ్యక్తిగా లక్ష్మణ్ రావు పాత్ర విశిష్టమని వక్తలు తెలిపారు. అనేకమంది యువకులకు గ్రామీణ జర్నలిస్టులుగా, స్టాఫ్ రిపోర్టర్లుగా, సబ్ ఎడిటర్లుగా పత్రికల్లో అవకాశాలు కల్పించడంలో ఆయన పోషించిన పాత్రను ప్రశంసించారు. ఉదయం, వార్త, ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, సాక్ష వంటి పత్రికల్లో వివిధ హెూదాల్లో పని చేసినప్పటికీ తరతమ భేదం లేకుండా అందరితో కలివిడిగా మెలిగిన వ్యక్తిగా, అత్యంత సాదాసీదా జీవితం గడుపుతూ జర్నలిస్టులందరికీ ఆదర్శంగా నిలిచారని సమావేశంలో గుర్తు చేశారు. లక్ష్మణ్ రావు మరణం గ్రామీణ జర్నలిజానికి తీరని లోటని, ఆయన ఆశయ సాధన దిశగా నడిచినప్పుడే ఆ లోటును కొంతైనా భర్తీ చేయగలమని అభిప్రాయపడ్డారు. ఈ సంతాప సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, డెస్క్ జర్నలిస్టులు, ఫొటో ఉ వీడియో జర్నలిస్టులు, వివిధ పత్రికల ప్రతినిధులు పాల్గొని లక్ష్మణ్ రావుకు ఘన నివాళులు అర్పించారు.

# రోడ్డు భద్రతే లక్ష్యం..

## పోచంమైదాన్‌లో అవగాహన సదస్సు, ర్యాలీ






**వరంగల్, 6 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ పోలీసు అధికారుల సమన్వయంతో పోచంమైదాన్ కూడలిలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు మరియు ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ హాజరై పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్, సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత, ఏఎస్పి శుభం, ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, వరంగల్ భారత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వలస సుధీర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత, మట్వాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టీ. జయపాల్ రెడ్డితో పాటు పలువురు సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై అవగాహన అత్యంత కీలకమైన అంశమని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు అనేక కుటుంబాలను నాశనం చేస్తున్న విషాద ఘటనలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్‌బెల్ట్ పెట్టుకోకపోవడం వంటి చర్యలు తీవ్రమైన ట్రాఫిక్ ఉల్లంఘనలని స్పష్టం చేశారు. ఒక్క క్షణపు నిర్లక్ష్యం ఒక ప్రాణాన్ని తీస్తుందని హెచ్చరిస్తూ, ప్రతి వాహనదారుడు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. రోడ్డు నియమాలు ప్రజల ప్రాణాలను, వారి కుటుంబాల భవిష్యత్తును కాపాడేందుకే రూపొందించబడ్డాయని, వాటిని పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మనందరి సామూహిక బాధ్యతగా పేర్కొన్నారు. అనంతరం డిసిపి ధార కవిత మాట్లాడుతూ, అతివేగం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం చిన్న తప్పులు కావని, అవి ప్రాణాంతక తప్పులుగా మారుతాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారు ప్రచురించిన ట్రాఫిక్ నియమాల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సుమారు 200 మంది విద్యార్థులు ప్లకార్డులు, నినాదాలతో రోడ్డు భద్రత ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, వాహనదారులతో ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం ముగింపులో కూడలి వద్ద న్యాయమూర్తులు, పోలీసు అధికారులు హెల్మెట్ ధరించిన వాహనదారులకు పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.

## పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో రంగోలి పోటీలు






**హన్మకొండ, 6 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కళాశాల సాంస్కృతిక విభాగం మరియు ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో రంగోలి పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి పాల్గొని మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ నేపథ్యంలో విద్యార్థినుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు రంగోలి పోటీలు నిర్వహించామని, ఇవి విద్యార్థుల నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు సంక్రాంతి పండుగ విశిష్టత, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా రంగురంగుల ముగ్గులు వేసి ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. కళాశాల సాంస్కృతిక విభాగం కన్వీనర్ డా. ఆర్. లక్ష్మకాంతం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు కవిత, డా. వి. మమత నాయకత్వంలో ఈ రంగోలి పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. అత్యుత్తమంగా రూపొందించిన రంగోలీలు, ముగ్గులకు బహుమతులు ప్రకటించగా, న్యాయనిర్ణేతలుగా అధ్యాపకులు డా. జి. సుహాసిని, ప్రొఫెసర్ బి. సునీత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం. అరుణ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనఉబోధనేతర సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొని ఆనందోత్సాహాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్, డీజే సౌండ్ నిషేధాజ్ఞలు అమలు




**సిద్దిపేట, 6 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల సురక్ష దృష్ట్యా సిటీ పోలీస్ యాక్ట్ నిబంధనలను అమలు చేస్తున్నట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. ఎం. విజయ్ కుమార్, ఐపీఎస్ వెల్లడించారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ యాక్ట్ 7(1)ఉ2016, సెక్షన్ 22(1)(ఎ) నుంచి (ఎఫ్), 22(2)(ఎ),(బి), 22(3) మరియు సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 30, పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం తేదీ 08-01-2026 ఉదయం 6:00 గంటల నుండి 23-01-2026 ఉదయం 6:00 గంటల వరకు ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయని తెలిపారు. ఈ కాలవ్యవధిలో కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తే ముందుగా సంబంధిత పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. బంద్‌ల పేరిట వివిధ కారణాలు చూపుతూ సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయాలని ఒత్తిడి చేయడం, బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా 08-01-2026 ఉదయం 6:00 గంటల నుండి 23-01-2026 ఉదయం 6:00 గంటల వరకు డీజే సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని తెలిపారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ యాక్ట్ 7(1)ఉ2016, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 30, పోలీస్ యాక్ట్ 1861, నాయిస్ పొల్యూషన్ (రెగ్యులేషన్, కంట్రోల్) రూల్స్ఉ2000 ప్రకారం ఈ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల చదువుకు ఇబ్బంది కలగకుండా శబ్ద కాలుష్యాన్ని నివారించడమే లక్ష్యంగా భారీ శబ్దాలతో కూడిన డీజే సౌండ్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. మైక్ సెట్ వినియోగం అత్యవసరంగా అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ అధికారుల అనుమతి పొందాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి డీజే సౌండ్ వినియోగించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై బిఎన్ఎస్ సెక్షన్ 223, సెక్షన్ 70(ఎ), 70(బి), 70(సి), 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, పోలీస్ యాక్ట్ 1861 సెక్షన్ 30 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ సురేష్ లాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేయూ విద్యార్థి జేఏసీ



**హన్మకొండ, 6 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ సోషల్ సైన్స్ డీన్, ఎస్డిఎల్సీ డైరెక్టర్, ఎకనామిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ సురేష్ లాల్ జన్మదినాన్ని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థి జేఏసీ చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సురేష్ లాల్‌ను శాలువాతో సన్మానించి, పూల మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ, కాకతీయ యూనివర్సిటీలో ప్రొఫెసర్ సురేష్ లాల్ సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల పక్షన నిరంతరం నిలబడి, వారి సంక్షమం కోసం కృషి చేస్తూ, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. భగవంతుడు ఆయనకు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించి, అనేక మంది విద్యార్థులు, పరిశోధక విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపేలా సేవలందించే శక్తిని ఇవ్వాలని అభిలషించారు. సమాజ సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకుని నూతన పరిశోధనలకు మార్గం వేయాలని, పరిశోధన రంగంలో మరింత ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల పక్షన, పరిశోధక విద్యార్థుల పక్షన మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి జెట్టి రాజేందర్, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకులు కందికొండ తిరుపతి, కేతపాక ప్రసాద్, కల్లేపల్లి ప్రశాంత్, బోస్కా నాగరాజు, అరవింద్ నరేష్, నిమనగోటి రాములు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వికారాబాద్ జిల్లా ప్రజలకు గమనిక - ఐదు రోజుల పాటు తాగునీటి సరఫరాలో అంతరాయం




**వికారాబాద్ / తాండూర్ / పరిగి 6 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

వికారాబాద్ జిల్లాలోని మున్సిపాలిటీలు మరియు పలు గ్రామాల ప్రజలకు మిషన్ భగీరథ అధికారులు కీలక సమాచారం వెల్లడించారు. ఎల్లూరు నుంచి గౌరిదేవిపల్లి వరకు ఉన్న ప్రధాన పైప్‌లైన్ వద్ద వాల్వ్ నిర్వహణ పనులు (వాల్వ్ మెయింటెనెన్స్) చేపట్టనున్న నేపథ్యంలో, ముడి నీటి సరఫరా తాత్కాలికంగా నిలిచిపోనుందని తెలిపారు. ఈ కారణంగా జనవరి 7వ తేదీ నుంచి జనవరి 11వ తేదీ వరకు వికారాబాద్, తాండూర్, పరిగి నియోజకవర్గాల పరిధిలోని మున్సిపాలిటీలు మరియు గ్రామాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. నీటి సరఫరాలో కలిగే ఈ తాత్కాలిక అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు. అవసరమైనంత తాగునీటిని ప్రజలు ముందుగానే నిల్వ చేసుకోవాలని సూచించారు. నిర్వహణ పనులు పూర్తయ్యిన వెంటనే యథవిధిగా నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని మిషన్ భగీరథ విభాగం స్పష్టం చేసింది.

## గృహలక్ష్మకి ఇందిరమ్మ ఆశీర్వాదం కాంగ్రెస్ అబద్ధపు హామీ : ఒంటేరు చక్రి స్వేరో

**వరంగల్, 6 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**



గృహలక్ష్మ పథకానికి ఇందిరమ్మ ఆశీర్వాదం అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు పూర్తిగా అబద్ధపు హామీలేనని ఒంటేరు చక్రి స్వేరో తీవ్ర విమర్శలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిజమైన పేదలను గుర్తించి వారికి ఇండ్లు కేటాయించిన విషయం ప్రజలకు తెలిసిందేనని ఆయన గుర్తుచేశారు. అయితే ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ, అర్హులైన పేదలను పక్కన పెట్టి తమకు నచ్చిన వారికి, అనర్హులైన కార్యకర్తలకు ఇండ్లు కేటాయించిందని ఆరోపించారు. పేద ప్రజలకు గూడు కల్పించాల్సిన చోట, వారి గూళ్లలో కూడా రాజకీయాలు చేసి నిజంగా నీడ లేని కుటుంబాలను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఈ అంశంపై గతంలో అధికారులకు, జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని, కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ పేరుతో బోగస్ నాయకులు, దళారుల చేతుల్లో పేద ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. మళ్లీ ఇదే తరహా దొంగ హామీలతో గృహలక్ష్మ పథకంలో లబ్ధి పొందిన వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని కాంగ్రెస్ నేతలు చేస్తున్న ప్రకటనలు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కోసం మాత్రమేనని ఒంటేరు చక్రి స్వేరో అభిప్రాయపడ్డారు. ప్రజలు ఈ హామీలను నమ్మి మోసపోవద్దని ఆయన హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఒప్పించి ఎక్కువ మంది పేదలకు న్యాయం చేసిన నాయకత్వం ఉందని, అలాంటి ప్రజాహిత దృక్పథం కలిగిన మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి నాయకత్వాన్ని ప్రజలు బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

## ప్రభుత్వ ఐటీఐలకు ముడి సరుకుల కొనుగోలుకు టెండర్ నోటిఫికేషన్ విడుదల

**హన్మకొండ, 6 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ ఐటీఐ హనుమకొండ, ఖాజీపేట, వరంగల్ సంస్థలకు అవసరమైన ముడి సరుకులు (రా మెటీరియల్) కొనుగోలుకు సంబంధించి టెండర్ నోటిఫికేషన్ విడుదలైంది. డి/స్టోర్/ప్రొక్యూర్‌మెంట్ ఆఫ్ రా మెటీరియల్/2025 ఫైల్ నంబర్‌తో 06-01-2026 తేదీన ఈ ప్రకటన జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రకటన ప్రకారం, ఐటీఐలలో వివిధ ట్రేడ్స్‌కు అవసరమైన ముడి సరుకుల సరఫరా కోసం రిజిస్టర్డ్ ఫర్మ్స్ మరియు సప్లయర్స్ నుంచి సీల్డ్ కవర్ కోటేషన్లు ఆహ్వానిస్తున్నారు. ఇందుకు అంచనా వ్యయాలు ఇలా నిర్ణయించారు: ప్రభుత్వ ఐటీఐ హనుమకొండ ఉ రూ. 10,42,349/-, ప్రభుత్వ ఐటీఐ ఖాజీపేట ఉ రూ. 5,76,000/-, ప్రభుత్వ ఐటీఐ వరంగల్ ఉ రూ. 4,57,348/- టెండర్‌లో పాల్గొనే సంస్థలు రూ. 3,000/- విలువైన డీడీ (ఈఎండి)ను సంబంధిత ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ పేరిట సమర్పించాల్సి ఉంటుంది. సీల్డ్ టెండర్ కవర్లను 16-01-2026 సాయంత్రం 5.00 గంటల లోపు సంబంధిత ఐటీఐలలో ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్‌లలో వేయాలని అధికారులు సూచించారు. టెండర్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, నిబంధనల కోసం ఆసక్తి గల ఫర్మ్స్ సంబంధిత ప్రభుత్వ ఐటీఐ కార్యాలయాలను సంప్రదించాలని తెలిపారు. ఈ టెండర్ ప్రక్రియ ద్వారా ఐటీఐలలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు అవసరమైన ముడి సరుకుల సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వెల్లడించారు. ఈ టెండర్ నోటిఫికేషన్‌పై ప్రభుత్వ ఐటీఐ హనుమకొండ, ఖాజీపేట, వరంగల్ ప్రిన్సిపాళ్లు సంతకాలు చేశారు.

## బ్యాంక్ కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**హన్మకొండ, 6 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డిసిసిబి) కార్యకలాపాలను సమర్థవంతంగా, చట్టబద్ధంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. మంగళవారం హనుమకొండలోని డిసిసిబి బ్యాంకును డిసిసిబి చైర్‌పర్సన్ హోదాలో కలెక్టర్ సందర్శించారు. అనంతరం డిసిసిబి పరిధిలోని జిల్లా సహకార శాఖ అధికారులు (డిసిఓలు)తో బ్యాంక్ నిర్వహణ తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బ్యాంక్ పనితీరును సమగ్రంగా సమీక్షస్తూ, రికవరీలు, సొంత డిపాజిట్లు, బ్యాంక్ ఆస్తులు, లోనింగ్ పాలసీ, ఉద్యోగుల పని తీరు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్యాంక్ నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చట్ట ప్రకారం పారదర్శకంగా కార్యకలాపాలు నిర్వహించాలని, బ్యాంక్ పెర్ఫార్మెన్స్‌ను మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. అదే విధంగా బ్యాంక్ సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. సమీక్ష సమావేశం అనంతరం నూతన సంవత్సరం 2026 సందర్భంగా డిసిసిబి బ్యాంక్ రూపొందించిన క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిసిఓ సంజీవ రెడ్డి, జనగామ డిసిఓ కోదండరాం, జయశంకర్ భూపాలపల్లి డిసిఓ వాలు నాయక్, వరంగల్ డిసిఓ నీరజ, డిసిసిబి బ్యాంక్ సీఈఓ వజీర్ సుల్తాన్, డీపీఎం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ పీజీ కళాశాలలో పి.సి.ఓ.ఎస్ పై అవగాహన సదస్సు

**హన్మకొండ, 6 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**






కేయూ డీన్ ఉ స్టూడెంట్ అఫైర్స్, సుబేదారి ఆధ్వర్యంలో యూనివర్సిటీ పీజీ కాలేజ్, యూనివర్సిటీ మహిళా పీజీ కాలేజ్ సంయుక్తంగా "పి.సి.ఓ.ఎస్ అవేర్నెస్ ప్రోగ్రాం" ను ఘనంగా నిర్వహించారు. మహిళా విద్యార్థినుల్లో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ అపర్ణా దర్గా ముఖ్య వక్తగా హాజరై, వయస్సు వచ్చిన బాలికలు భవిష్యత్తులో ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, ముఖ్యంగా పీరియడ్స్ సమయంలో కలిగే ఇబ్బందులు, పి.సి.ఓ.ఎస్ లక్షణాలు, కారణాలు, నివారణ మార్గాలపై సుమారు రెండు గంటల పాటు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అపర్ణా మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలి అత్యంత అవసరమని, జంక్ ఫుడ్‌ను తగ్గించడం, సమయానికి సరైన ఆహారం తీసుకోవడం, తగినంత నిద్ర, వ్యాయామం చేయడం, మొబైల్ ఫోన్ వినియోగాన్ని పరిమితం చేయడం ద్వారా పి.సి.ఓ.ఎస్ సమస్యలను చాలా వరకు నియంత్రించవచ్చని వివరించారు. చిన్న వయస్సు నుంచే శారీరక, మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి కేయూ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ బైరి నిరంజన్ అధ్యక్షత వహించగా, చీఫ్ గెస్ట్‌గా ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి పాల్గొని మాట్లాడుతూ, ఇటువంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు మహిళా విద్యార్థినుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సుబేదారి పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నరసింహ చారి, యూనివర్సిటీ ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సౌజన్య, కేయూ యూత్ ఆఫీసర్ డాక్టర్ రాధిక పాల్గొన్నారు. అదేవిధంగా డాక్టర్ రమాదేవి, డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ సరిత, రజితతో పాటు యూనివర్సిటీ మహిళా పీజీ కాలేజ్ విద్యార్థినులు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేశారు.

# రాజశ్రీ పెరటి కోళ్ల పంపిణి కార్యక్రమం






**పోషకాహార లోప నివారణతో పాటు అదనపు ఆదాయం ఉ డాక్టర్ స్. బిందు మాధురి**

**మామునూరు, 6 జనవరి 2016 (జై భీమ్ న్యూస్)**

గ్రామీణ ప్రాంతాల్లో రాజశ్రీ పెరటి కోళ్ల పెంపకం ద్వారా పోషకాహార లోపాన్ని అరికట్టడమే కాకుండా రైతులకు స్థిరమైన అదనపు ఆదాయం లభిస్తుందని డాక్టర్ బిందు మాధురి తెలిపారు. మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు ఆధ్వర్యంలో, పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం సహకారంతో తీగరాజుపల్లి, అంబేద్కర్ నగర్ ప్రాంతాలకు చెందిన 100 మంది రైతులకు పెరటిలో పెంచుకునేందుకు అనువైన రాజశ్రీ జాతి కోళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ స్. బిందు మాధురి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా పిండి పదార్థాల ఆధారిత ఆహారమే తీసుకోవడం వల్ల రైతు కుటుంబాల్లో ప్రోటీన్ లోపం విస్తృతంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా గర్భిణీ మహిళలకు అవసరమైన పోషకాలు అందకపోవడం వల్ల తక్కువ బరువుతో శిశువులు జన్మించడం, ఎనీమియా (రక్తహీనత) వంటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సమస్యలకు పరిష్కారంగా, ఇంటి ఆవరణలో తక్కువ ఖర్చుతో సులభంగా పెంచుకునేలా పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు రాజశ్రీ కోళ్లను అభివృద్ధి చేశారని వివరించారు. ఈ జాతి కోళ్లకు మధ్యస్థ శరీర పరిమాణం, పొడవైన కాళ్లు ఉండటం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో సాధారణంగా ఎదురయ్యే కుక్కలు, పిల్లులు వంటి జంతువుల నుంచి రక్షించుకోవడం సులభమని చెప్పారు. అలాగే వీటికి స్థానిక వాతావరణానికి అనుకూలత ఎక్కువగా ఉండటంతో పాటు వ్యాధి నిరోధక శక్తి కూడా మెరుగ్గా ఉంటుందని తెలిపారు. రాజశ్రీ కోళ్ల ద్వారా లభించే గుడ్లు పోషక విలువలు అధికంగా కలిగి ఉండటమే కాకుండా, వీటి గుడ్లను ఇతర కోళ్ల ద్వారా పొదిగించుకుని మరింతగా పెంపకం చేసుకోవచ్చని చెప్పారు. తద్వారా కుటుంబ అవసరాలకు సరిపడా గుడ్లు, మాంసం లభించడమే కాకుండా మిగిలిన వాటిని విక్రయించి అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. గ్రామీణ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఇంటి ఆవరణలోనే రాజశ్రీ పెరటి కోళ్ల పెంపకాన్ని ప్రారంభించి, పోషకాహార భద్రతతో పాటు ఆర్థిక స్వావలంబన సాధించాలని డాక్టర్ బిందు మాధురి సూచించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ జె. సాయి కిరణ్, డాక్టర్ రాజు, సంబంధిత సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏసీబీ అదుపులో నాగిరెడ్డి పేట ఎమ్మార్వో

## రూ.50 వేల లంచం కేసులో రెడ్ హ్యాండెడ్‌గా పట్టివేత



**కామారెడ్డి జిల్లా, 6 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

లంచం డిమాండ్ చేసి పట్టుబడిన ఘటనలో కామారెడ్డి జిల్లా నాగిరెడ్డి పేట మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) యార్లగడ్డ శ్రీనివాసరావును అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఫిర్యాదుదారుని తండ్రి పేరుపై ఉన్న వ్యవసాయ భూమిని, ఫిర్యాదుదారుని పేరుపై మార్చేందుకు అనుకూలంగా నివేదికను సంబంధిత అధికారులకు పంపించేందుకు లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ మేరకు తహసీల్దార్ యార్లగడ్డ శ్రీనివాసరావు ఫిర్యాదుదారుని నుంచి రూ.50,000 లంచం తీసుకునేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. ముందుగా అందిన ఫిర్యాదు మేరకు పథకం ప్రకారం నిఘా ఏర్పాటు చేసిన ఏసీబీ అధికారులు, లంచం లావాదేవీ జరుగుతున్న సమయంలో దాడులు నిర్వహించారు. తహసీల్దార్ సూచన మేరకు ఒక ప్రైవేట్ వ్యక్తి అయిన చిన్నూరి అజయ్ ద్వారా లంచం మొత్తాన్ని స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన ఆధారాలు స్వాధీనం చేసుకున్న అధికారులు, తహసీల్దార్‌తో పాటు లంచం తీసుకునేందుకు సహకరించిన ప్రైవేట్ వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అవినీతికి పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.

## ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే 8వ తేదీలోగా తెలియజేయాలి - జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హన్మకొండ, 6 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

పరకాల మున్సిపాలిటీ పరిధిలో రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సలహాలు, సూచనలు, అభ్యంతరాలు ఉంటే ఈ నెల 8వ తేదీలోగా తెలియజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మున్సిపాలిటీ ఓటర్ల జాబితాపై సలహాలుఉసూచనలు, అభ్యంతరాల స్వీకరణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సంబంధిత అంశాలపై కలెక్టర్ సమగ్రంగా చర్చించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 1వ తేదీన పరకాల మున్సిపాలిటీకి సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించామని, దానిపై ఏవైనా తప్పులు, మార్పులు లేదా అభ్యంతరాలు ఉంటే నిర్దేశిత గడువు అయిన 8వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా పూర్తిచేయడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్తో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ.వి. శ్రీనివాసరావు, రావు అమరేందర్ రెడ్డి, శనిగరపు రాజు, జి. ప్రభాకర్ రెడ్డి, కుసుమ శ్యాంసుందర్, సయ్యద్ ఫైజుల్లా, నాగబెల్లి రజనీకాంత్, శ్రీనివాస్, వీరేష్ రావు, వెంకటస్వామి, నిరంజన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబాల శ్రీరాములపల్లి గ్రామాల్లో విద్యుత్ శాఖ ప్రజాబాట

**సమస్యల పరిష్కారానికి ప్రత్యక్ష చర్యలు**




**హన్మకొండ, 6 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

కమలాపూర్ మండలం పరిధిలోని అంబాల, శ్రీరాములపల్లి, మర్రిపెల్లిగూడెం గ్రామాల్లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ అధికారులు, సిబ్బంది గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. గ్రామ పరిధిలో ఉన్న లూజ్ లైన్లు, ఓవర్‌లోడ్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు, బావుల కాడ విద్యుత్ ఇబ్బందులు, ప్రమాదకరంగా వేలాడుతున్న వైర్లు వంటి అంశాలను గుర్తించి, వాటిని వెంటనే సరిచేసే దిశగా కార్యాచరణ రూపొందించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి, విద్యుత్ వినియోగం మరియు భద్రతా నియమాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ ప్రజాబాట కార్యక్రమంలో అంబాల గ్రామ సర్పంచ్ కుమారస్వామి, శ్రీరాములపల్లి గ్రామ సర్పంచ్ చిలువేరు ఓదమ్మ మోహన్, ఉపసర్పంచ్ గుర్రం దిలీప్, బోయిని శ్రవణ్, కారోబార్ సురేందర్, ఆసిఫ్‌లతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యుత్ శాఖ తరఫున వంశీ (ఏడి), రాములు (ఏఈ), సంపత్ రెడ్డి (ఏఈ), లైన్‌మన్ శ్రీనివాస్, హెల్పర్ రాజు హాజరై ప్రజలకు సమస్యల పరిష్కారంపై భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఏడి వంశీ మాట్లాడుతూ, గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిరంతరం, సురక్షతంగా ఉండేలా ప్రజాబాట కార్యక్రమం ద్వారా ప్రత్యక్షంగా సమస్యలను గుర్తిస్తున్నామని తెలిపారు. లూజ్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన లోపాలను వెంటనే సరిచేస్తామని, ప్రజలు తమ ప్రాంతాల్లో ఏవైనా విద్యుత్ సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నంబర్ 1912కు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలుఉవిద్యుత్ శాఖ సమన్వయంతో పనిచేస్తే గ్రామాల్లో విద్యుత్ ఇబ్బందులు పూర్తిగా తగ్గుతాయని అన్నారు. అనంతరం ఏఈ రాములు మాట్లాడుతూ, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలే కీలకమని పేర్కొన్నారు. రైతులు, గ్రామస్థులు లూజ్ లైన్లు లేదా ప్రమాదకరంగా వేలాడుతున్న వైర్లు కనిపించిన వెంటనే శాఖకు తెలియజేయాలని, ట్రాన్స్‌ఫార్మర్‌ల చుట్టూ భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని, బావుల వద్ద మోటార్లకు సరైన ఎర్తింగ్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. లైన్‌మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రతిరోజూ లైన్లను పరిశీలిస్తూ చిన్న లోపాలు పెద్ద ప్రమాదాలుగా మారకుండా వెంటనే సరిచేస్తున్నామని తెలిపారు. చెట్లు లైన్లపై పడినప్పుడు, వైర్లు తెగినప్పుడు లేదా స్పార్కింగ్ కనిపించిన వెంటనే ఆలస్యం చేయకుండా శాఖకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఇదే కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ సెక్షన్ పరిధిలోని మర్రిపల్లిగూడెం గ్రామంలో ఏడిఈ, ఏఈల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రజాబాట నిర్వహించి, గ్రామ ప్రజలకు విద్యుత్ వినియోగం, భద్రతపై విస్తృత అవగాహన కల్పించారు. ఇకనుంచి ప్రతి మంగళవారం, గురువారం, శనివారాల్లో ఒక్కొక్క గ్రామానికి వెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ (ఏడిఈ), మల్లికార్జున్ (డీఈ), సంపత్ రెడ్డి (ఏఈ), ఎఎల్ఎం కుమారస్వామి, కరెంట్ సిబ్బంది, రైతులు అఖిల్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడేలా, ప్రమాదాలు జరగకుండా ఇలాంటి ప్రజాబాట కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని విద్యుత్ శాఖ అధికారులు స్పష్టం చేశారు.

# సుజాత విద్యానికేతన్‌లో సింగిల్ పేజీ పర్యావరణ క్యాలెండర్ ఆవిష్కరణ






**హసన్‌పర్తి, 6 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో సింగిల్ పేజీ (ఎకో) పర్యావరణ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన నిర్వహించగా, 66వ డివిజన్ కార్పొరేటర్ శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ, సింగిల్ పేజీ ఎకో క్యాలెండర్ విద్యార్థులతో పాటు పెద్దలకు కూడా తేదీలు, వారాలు సులభంగా తెలుసుకునేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. అదే సమయంలో పర్యావరణంపై అవగాహన కల్పించడంతో పాటు, తేదీలను పజిల్‌లా గుర్తించే విధానం ద్వారా గణిత శాస్త్రం సమ్మిళితమై ఉండటం ఈ క్యాలెండర్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. గత 30 సంవత్సరాలుగా సుజాత విద్యానికేతన్ పాఠశాల పర్యావరణ పరిరక్షణపై అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, విద్యార్థులు ప్రకృతిని కాపాడుతూ ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. ఇలాంటి పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ, పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో గత మూడు దశాబ్దాలుగా వనమహోత్సవం, గ్రీన్ దీపావళి, గ్రీన్ రంగోలి, గ్రీన్ హోలీ, పేపర్ కైట్స్ డే, ధరిత్రి దినోత్సవం, జల సంరక్షణ, మట్టి వినాయక విగ్రహాల తయారీ, ఉచిత పంపిణీ వంటి అనేక పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సేవలకు గుర్తింపుగా పాఠశాలకు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పర్యావరణ మిత్ర అవార్డులు లభించాయని వెల్లడించారు. అలాగే విద్యార్థులను ఏకో టూరిజం భాగంగా ఏటూరునాగారం వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి విజ్ఞాన విహార యాత్రకు తీసుకువెళ్లినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు చదువుతో పాటు ప్రకృతి, పర్యావరణం, ప్రాణుల పట్ల దయ, జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రహదారుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





**ములుగు, 6 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

ములుగు జిల్లా మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించి చేపట్టిన రహదారుల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలంలోని మేడారం హరిత హోటల్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధ్యక్షతన ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్‌తో కలిసి జోనల్ అధికారులు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొత్తూరుఉమేడారం, కాల్వపల్లిఉమేడారం రహదారుల నిర్మాణాలను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. భక్తులకు పార్కింగ్ స్థలాల వివరాలు స్పష్టంగా తెలిసేలా రహదారుల ఇరువైపులా అవసరమైన చోట్ల సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే గోవిందరాజుల పూజారుల కోసం ఏర్పాటు చేస్తున్న వెయిటింగ్ హాల్ పనులను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. భక్తుల భద్రత దృష్ట్యా జంపన్న వాగు, గద్దెల వద్ద టీటీడీ కళ్యాణ మండపం, ఇంగ్లీష్ మీడియం పాఠశాలుఈ మూడు ప్రాంతాల్లో అంబులెన్సులు నిరంతరం అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. జాతర సమయంలో రద్దీగా ఉండే ప్రాంతాల్లో వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీటి సరఫరా చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డీఎస్పీ రవీందర్, జోనల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం గద్దెల పరిసరాల్లో మీడియా పాయింట్ పరిశీలన



**ములుగు జిల్లా, మేడారం, 6 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

సమ్మక్కఉసారలమ్మ మహా జాతర నేపథ్యంలో మేడారం గద్దెల పరిసరాల్లో ఏర్పాటు చేయనున్న మీడియా పాయింట్ పనులను జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జాతరకు దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా వచ్చే మీడియా ప్రతినిధులకు సౌకర్యవంతంగా సమాచారం అందించే విధంగా ఏర్పాట్లు ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. అమ్మవార్ల దర్శనం అనంతరం ముఖ్యమంత్రి, మంత్రులు మీడియాతో మాట్లాడే కార్యక్రమాలు సజావుగా జరిగేలా వేదిక స్థానం, భద్రత, ప్రవేశఉనిష్క్రమణ మార్గాలు, వాహనాల పార్కింగ్, విద్యుత్ సరఫరా, సౌండ్ సిస్టమ్, బ్యాక్‌డ్రాప్, మీడియా నిలబడే ప్రాంతం వంటి అంశాలపై కలెక్టర్ సవివరంగా సమీక్షించారు. అవసరమైన చోట్ల తక్షణ మార్పులు చేయాలని సూచించారు. భద్రతా పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా పోలీస్, రెవెన్యూ, పీఆర్ విభాగాల మధ్య సమన్వయం ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జాతర రోజుల్లో అధిక సంఖ్యలో వచ్చే భక్తులు, మీడియా ప్రతినిధుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని క్రౌడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్ రూపొందించాలని తెలిపారు. మీడియా పాయింట్ వద్ద స్పష్టమైన సైన్‌బోర్డులు, బారికేడ్లు, సహాయక సిబ్బంది ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్ భద్రతా ఏర్పాట్లపై వివరించారు. మీడియా కార్యక్రమాల సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా బందోబస్తు కట్టుదిట్టంగా ఉంటుందని తెలిపారు. ఆర్డీఓ వెంకటేష్ రెవెన్యూ శాఖ తరఫున చేపడుతున్న ఏర్పాట్లను వివరించగా, డీపీఆర్ఓ రఫీక్ మీడియా సమన్వయం, సమాచార ప్రసారం విధానాలపై అవగాహన కల్పించారు. కలెక్టర్ టి.ఎస్. దివాకర్ మాట్లాడుతూ, మీడియా పాయింట్‌కు సంబంధించిన అన్ని పనులను 1ఉ2 రోజుల్లో పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జాతర నిర్వహణలో పారదర్శకత, సమాచార వేగం, భద్రత ముఖ్యమని పేర్కొంటూ, ప్రతి విభాగం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ, పీఆర్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొని ఏర్పాట్లను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టారు.

## వైసీపీ నేతలది నీతిమాలిన రాజకీయం: వసంత కృష్ణప్రసాద్

**భోగాపురం, జై భీమ్ న్యూస్**

భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ పై కూటమి ప్రభుత్వం – వైసీపీ మధ్య క్రెడిట్ పంచాయితీ తారాస్థాయికి చేరింది. రెండు రోజుల క్రితం మొదటి వాలిడేషన్ ఫ్లైట్ సక్సెస్‌ఫుల్‌గా ల్యాండ్ అయిన తర్వాత ఈ రచ్చ మరింత ముదిరింది. ఈ నేపథ్యంలో మైలవరం టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వైసీపీపై ఘాటుగా విరుచుకుపడ్డారు. "భోగాపురం ఎయిర్‌పోర్ట్‌పై వైసీపీ నీతిమాలిన రాజకీయాలు చేస్తోంది. ఎవరికో పుట్టిన బిడ్డను తన బిడ్డ అని చెప్పుకునే స్థాయికి వైసీపీ నాయకులు దిగజారారు" అంటూ ఎద్దేవా చేశారు. వైసీపీ నిర్మాణాత్మక ప్రతిపక్షంగా సూచనలు ఇస్తే స్వీకరిస్తామని, కానీ ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం సరికాదని హితవు పలికారు. మెడికల్ కాలేజీల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కూటమి కృషి చేస్తుంటే, వైసీపీ కోటి సంతకాల పేరుతో కుట్రలు పన్నుతోందని విమర్శించారు. అనవసర రాజకీయాలు మాని ప్రజల మేలు కోసం పనిచేస్తే రాబోయే ఎన్నికల్లో కొంత అయినా ప్రజలు ఆదరిస్తారని, ఆ విషయం వైసీపీ నేతలు గ్రహించాలని సూచించారు. కాగా, భోగాపురం ప్రాజెక్ట్ 2015లో చంద్రబాబు హయాంలో మొదలైంది. భూసేకరణ, టెండర్లు టీడీపీ హయాంలోనే పూర్తయ్యాయి. ఇప్పుడు మళ్లీ కూటమి వచ్చాక పనులు వేగవంతమయ్యాయి. వైసీపీ ఇప్పుడు క్రెడిట్ కొట్టే ప్రయత్నం చేస్తోందని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. మరోవైపు, భోగాపురం విమానాశ్రయంలో ఈ ఏడాది జూన్ నాటికి కమర్షియల్ ఆపరేషన్స్ మొదలయ్యే

## హైదరాబాద్‌కు నిరంతరాయంగా నీరు

**రూ.8000 కోట్లతో ఓఆర్ఆర్ చుట్టూ వాటర్ గ్రిడ్!**

**ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ 140 కిలోమీటర్ల వాటర్ రింగ్ మెయిన్ నిర్మాణం ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర నివేదికను సిద్ధం చేసిన జలమండలి**

**త్వరలో ప్రభుత్వానికి డీపీఆర్ సమర్పించి పరిపాలన, ఆర్థిక అనుమతులు కోరనున్న అధికారులు**

**గోదావరి, కృష్ణా సహా అన్ని నీటి వనరులను అనుసంధానించి సరఫరా**




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

భాగ్యనగర ప్రజల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా హైదరాబాద్ మహానగర పాలక సంస్థ జలమండలి ఒక బృహత్ ప్రణాళికను సిద్ధం చేసింది. నగరానికి నిరంతరాయంగా, ఎలాంటి అంతరాయం లేకుండా నీటిని సరఫరా చేసే లక్ష్యంతో ఏకంగా రూ. 8,000 కోట్ల అంచనా వ్యయంతో భారీ ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి ఒక వాటర్ రింగ్ మెయిన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలన్న ఈ ప్రతిపాదనకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (ఖూ=) కూడా పూర్తయింది. త్వరలోనే దీన్ని పరిపాలన, ఆర్థిక అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో పాక్షకంగా లీనియర్ పైప్‌లైన్ వ్యవస్థ అమల్లో ఉంది. దీనివల్ల ప్రధాన పైప్‌లైన్‌లో ఎక్కడైనా మరమ్మతులు వచ్చినా లేదా ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తినా, ఆ లైన్‌పై ఆధారపడిన లక్షలాది మందికి గంటల తరబడి, కొన్నిసార్లు రోజుల తరబడి నీటి సరఫరా నిలిచిపోతోంది. ఉదాహరణకు, ఎల్బీ నగర్ జోన్‌లోని కొన్ని ప్రాంతాలు అక్కంపల్లి రిజర్వాయర్‌పైనే ఆధారపడటంతో 3 నుంచి 4 రోజులకు ఒకసారి మాత్రమే నీటిని పొందుతున్నాయి. ఈ సమస్యలను అధిగమించి, నగరాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ఈ రింగ్ మెయిన్ వ్యవస్థను ప్రతిపాదించారు. కోటిన్నర జనాభాకు చేరువవుతున్న నగరానికి ఈ ప్రాజెక్ట్ అత్యంత కీలకం కానుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా ఓఆర్ఆర్ చుట్టూ 140 కిలోమీటర్ల పొడవునా ప్రధాన పైప్‌లైన్ (రింగ్ మెయిన్) నిర్మిస్తారు. దీనికి అనుబంధంగా, ఓఆర్ఆర్‌కు సమీపంలోని అంతర్గత ప్రాంతాలకు నీటిని చేరవేసేందుకు 98 కిలోమీటర్ల పొడవైన రేడియల్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తారు. ఈ వ్యవస్థ ద్వారా నగరానికి నీటిని సరఫరా చేస్తున్న ఐదు ప్రధాన వనరులైన గోదావరి, కృష్ణా, మంజీరా, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లను పరస్పరం అనుసంధానిస్తారు. "ఈ అనుసంధానం వల్ల నగరంలోని ఏ ప్రాంతమూ కేవలం ఒకే నీటి వనరుపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. ఒక మార్గంలో సరఫరాకు అంతరాయం కలిగితే, తక్షణమే మరో మార్గం నుంచి నీటిని మళ్లించి సరఫరాను స్థిరీకరించవచ్చు. ఇది మొత్తం సరఫరా వ్యవస్థకు భరోసా ఇస్తుంది" అని జలమండలికి చెందిన ఒక సీనియర్ అధికారి వివరించారు. ఇదే సమయంలో, మంజీరా, ఉస్మాన్‌సాగర్ సరఫరా నెట్‌వర్క్‌ల ఆధునికీకరణకు రూ. 1,000 కోట్లతో పనులు చేపడుతున్నామని, దీనివల్ల నీటి నష్టాలను తగ్గించి, నాణ్యతను పెంచవచ్చని ఆయన తెలిపారు. ఈ డీపీఆర్‌కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆమోదం లభించిన వెంటనే తదుపరి ప్రక్రియ ప్రారంభమవుతుంది. గోదావరి ఫేజ్–×× ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చే 2027 నాటికి ఈ రింగ్ మెయిన్ ప్రాజెక్టును కూడా పూర్తి చేయాలని జలమండలి లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే హైదరాబాద్ నీటి సరఫరా వ్యవస్థలో ఇదొక విప్లవాత్మక మార్పు అవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## జీసీటిఎ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి

**హన్మకొండ, 6 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**



తెలంగాణ ప్రభుత్వ కాలేజీ టీచర్ అసోసియేషన్ (జీసీటిఎ) 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య . ప్రతాప్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీసీటిఎ కార్యదర్శి డాక్టర్ దాసరి సమ్మయ్యతో పాటు డాక్టర్ ఎ. రమేష్, డాక్టర్ పి. రాజి రెడ్డి, డాక్టర్ సీతారం, డాక్టర్ సిహెచ్. భాస్కర్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ శివనాగ శ్రీనివాస్, డాక్టర్ బి. శ్రీనివాస్ నాయక్, డాక్టర్ దినాకర్, డాక్టర్ ఎం. ఘన్ సింగ్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా విద్యా రంగ అభివృద్ధి, అధ్యాపకుల పాత్రపై చర్చలు జరిగాయి.

## కేయూ విద్యార్థిని పి. అఖిలకు జాతీయ స్థాయి ఘన విజయం

**వికసిత్ భారత్ చాంపియన్‌షిప్‌కు ఎంపిక**

**హన్మకొండ, 6 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (కో–ఎడ్యుకేషన్)కు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పి. అఖిల, ఎ. వినయ్, షైక్ సానియా, ఎం. పూజా జ్యోతికలు మైభారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి నేషనల్ యూత్ ఫెస్టివల్ (ఎన్‌వైఎఫ్) పోటీ ఎన్‌వైఎఫ్ఉవీబీవైఎల్‌డీఉ2026లో పాల్గొన్నారు. ఈ పోటీ హైదరాబాద్లోని వివేకానంద డిగ్రీ కాలేజ్లో నిర్వహించబడింది. ఈ పోటీలో పాల్గొన్న అభ్యర్థులలో పి. అఖిలను స్టేజ్ఉ×ఎ : వికసిత్ భారత్ చాంపియన్‌షిప్కు ఎంపిక చేశారు. ఈ జాతీయ స్థాయి పోటీ 07-01-2026 నుంచి 13-01-2026 వరకు న్యూఢిల్లీలో జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానుండగా, ఆయన సమక్షంలో అఖిల తన ప్రెజెంటేషన్‌ను ప్రదర్శించనున్నారు. "స్మార్ట్ అగ్రికల్చర్ అండ్ ది ఫ్యూచర్ ఫార్మరు అనే అంశంపై అఖిల చేసిన ప్రెజెంటేషన్‌లో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, వినూత్న సాంకేతికతల వినియోగం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం, స్థిరమైన అభివృద్ధిని సాధించడం వంటి అంశాలపై ఆమె స్పష్టంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. రమణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. డి. శైలజ, ఎం. సౌజన్య, ఎ. సిద్ధార్థతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది అఖిలను ఘనంగా అభినందిస్తూ, జాతీయ స్థాయిలో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV

# స్కానింగ్ సెంటర్లపై కఠిన నిఘా, ఆకస్మిక తనిఖీలు తప్పనిసరి - జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హన్మకొండ, 6 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా స్కానింగ్ సెంటర్లపై పటిష్ట నిఘా ఉంచడంతో పాటు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పీసీపీఎన్‌డీటీ (గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం) జిల్లా మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథరిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో ఈ సంవత్సరం నమోదైన జననాల్లో లింగ నిష్పత్తి, మండలాల వారీగా బాలికల సంఖ్య తగ్గుదల వంటి అంశాలపై సమీక్ష చేపట్టారు. జిల్లాలో వెయ్యి మంది బాలురకు 925 మంది బాలికలు ఉన్నట్లు అధికారులు వివరించగా, ఇందుకు గల కారణాలను లోతుగా విశ్లేషించాలని కలెక్టర్ సూచించారు. లింగ నిష్పత్తి మెరుగుపడేందుకు వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షమ శాఖ, పోలీస్ శాఖలు సమన్వయంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అనుమానిత స్కానింగ్ సెంటర్లపై నిరంతర నిఘాతో పాటు డెకాయ్ ఆపరేషన్లు కూడా నిర్వహించాలని స్పష్టం చేశారు. అలాగే డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ద్వారా మెడికల్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఎంటీపీ కిట్ల విక్రయ రికార్డులు, డాక్టర్ల ప్రిస్క్రిప్షన్లను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది ఇప్పటికే ఆడపిల్లను కలిగి ఉన్న గర్భిణీలు, మొదటి త్రైమాసికంలో నమోదు చేసుకున్న గర్భిణీలను క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేయాలని సూచించారు. రేడియాలజిస్టులు, గైనకాలజిస్టుల కోసం అవగాహన వర్క్‌షాపులు నిర్వహించాలని కూడా తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్. చందన మాట్లాడుతూ, సురక్షితం కాని పద్ధతుల్లో గర్భస్రావాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పోక్సో కేసుల్లో బాధిత బాలికలను వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షమ శాఖలు సమన్వయంతో ఫాలోఅప్ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎ. అప్పయ్య (డీఎంహెచ్‌వో) మాట్లాడుతూ, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినా




లేదా చట్టవిరుద్ధంగా గర్భస్రావాలు చేసినా 6300-030940 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఈ.వి. శ్రీనివాసరావు, ప్రశాంత్ రెడ్డి, జిల్లా స్త్రీ శిశు సంక్షమ శాఖ అధికారి జయంతి, మాతా శిశు సంక్షమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా, డాక్టర్ నవీన్, డెమో వి అశోక్ రెడ్డి, ఎస్‌వో ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు మారు పేరు : సుశీల రాజ్

**గిరిజనుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం**
**కార్పొరేటర్‌గా అవకాశం ఇస్తే సేవకు సిద్ధం: సుశీల రాజ్**



**హైద్రాబాద్, 6 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

గిరిజనుల హక్కుల పరిరక్షణే జీవిత లక్ష్యంగా గత పదహారు సంవత్సరాలుగా నిరంతరంగా ఉద్యమిస్తున్న నాయకురాలు సుశీల రాజ్, అవకాశం లభిస్తే కార్పొరేటర్‌గా పోటీ చేసి ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేస్తానని స్పష్టం చేశారు. గతంలో సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షురాలిగా, అలాగే ఎల్.హెచ్.పి.ఎస్ (లంబాడా హక్కుల పోరాట సమితి) రాష్ట్ర అధ్యక్షురాలిగా కీలక బాధ్యతలు నిర్వర్తించిన ఆమె, 2009 నుంచి బంజారా సమాజంలో చైతన్యం తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. గిరిజనుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రజల్లో అవగాహన పెంచుతున్నారని అనుచరులు పేర్కొంటున్నారు. బంజారా సమాజానికి సంబంధించిన భూ హక్కులు, రిజర్వేషన్లు, సంక్షమ పథకాల అమలు, సామాజిక న్యాయం వంటి అంశాలపై ఆమె అనేక ఉద్యమాలు, కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా గిరిజన మహిళల హక్కులు, విద్య, ఉపాధి అవకాశాల కల్పన దిశగా ఆమె చేసిన కృషి విశేషమని పలువురు ప్రశంసిస్తున్నారు. అనేక సభల్లో ఆమె చేసిన ప్రసంగాలు యువతను, తల్లిదండ్రులను ప్రభావితం చేసి సామాజిక మార్పుకు ప్రేరణగా నిలిచాయి. రాజకీయ పదవులు లక్ష్యం కాకుండా ప్రజాసేవే తన జీవిత ఆశయం అని పేర్కొన్న సుశీల రాజ్, స్థానిక స్వయంపాలన సంస్థల్లో ప్రజలకు చేరువగా ఉండి సమస్యలను నేరుగా పరిష్కరించడమే తన లక్ష్యమని వెల్లడించారు. గిరిజనుల హక్కుల కోసం తన పోరాటం ఎప్పటికీ కొనసాగుతుందని ఆమె స్పష్టంగా తెలియజేశారు.

# నాకు ఇప్పుడు అర్థమైంది: మీనాక్ష చౌదరి



హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వడం .. హిట్ కొట్టడం .. యూత్ హృదయాలను గెలుచుకోవడం అంత ఆషా మాషీ విషయమేం కాదు. హీరోయిన్స్ గ్లామర్ పరంగా ఆడియన్స్ దృష్టిని ఒక రేంజ్ లో ఆకర్షించాలి. ఆ తరువాత పాత్ర పరంగా తమ అభినయంతో ఆకట్టుకోవాలి. ఆ సినిమా విజయాన్ని సాధించాలి. అప్పుడే ్రియర్ పరంగా ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుంది. అలా అన్ని వైపుల నుంచి మంచి మార్కులు కొట్టేసిన కథనాయికగా మీనాక్ష చౌదరి కనిపిస్తుంది. మీనాక్ష చౌదరి తాజా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రావడానికి 'అనగనగా ఒక రాజు' సిద్ధమైంది. సంక్రాంతి కానుకగా జనవరి 14వ తేదీన థియేటర్లలో దిగిపోనుంది. నవీన్ పోలిశెట్టి జోడీగా ఆమె నటించిన సినిమా ఇది. గత ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో హిట్ అందుకున్న మీనాక్ష చౌదరి, ఈ ఏడాది మరో సినిమాతో రంగంలోకి దిగుతుండటం విశేషం. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్స్ తో ఆమె బీజీగా ఉన్నారు. తాజా ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ .. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో గోదావరి జిల్లాలలో సంక్రాంతి ఎలా జరుగుతుందనేది నాకు అర్థమైంది. అలాగే ఈ ప్రాంతంలో సినిమాల పట్ల ఎంత క్రేజ్ ఉంటుందనేది కూడా నేను గమనించాను. కొన్ని రకాల స్వీట్స్ కి గోదావరి జిల్లాలు స్పెషల్ అని అర్థమైంది. ప్రతి సంక్రాంతికి నా సినిమా వస్తుండటం నా అదృష్టంగా భావిస్తున్నాను. 'అనగనగా ఒక రాజు' హిట్ అవుతుందనే నమ్మకం బలంగా ఉంది'' అని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.


# కంప్యూటర్ "ని" కుల్ల బొడిశారు

**షార్ట్ సర్క్యూట్ అంటూ బొంకుతున్నారు.**
**అవినీతి ఆధారాలను మాయం చేశారు**
**అడ్డ కాడి కూలీల లెక్కలను కనురెప్ప పాటలో కతం చేశారు.**
**ప్రధాన కారకులై నిరంజన్ రెడ్డి, నవీన్ పైచర్యలు తీసుకోవాలంటున్న విద్యార్థులు.**
**పేద విద్యార్థుల సొమ్మును పందికొక్కుల మేస్తున్నారు.**
**కాకతీయ యూనివర్సిటీలో అవినీతి బాగోతం..!**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ యూనివర్సిటీ హాస్టల్స్ పరిపాలనలో అవినీతి అక్రమాలు అవినీతి భాగోతాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని తెలపడానికి ప్రధానమైన నిదర్శనంగా హాస్టల్స్ ఆఫీసులోని ప్రధాన కంప్యూటర్ షార్ట్ సర్క్యూట్తో కాలిపోయిందని బొంగుతుండడం అధికారులు ఉద్యోగుల బరితెగింపు తనానికి నిదర్శనంగా మారిపోయిందని విద్యార్థులు తీవ్రంగా మండిపడుతున్నారు.కేయూ హాస్టల్స్ చుట్టూ చక్కర్లు కొడుతున్న కీచకుడు వాడి అనుచరులే ఈ ఉదంతానికి పాల్పడినారని విద్యార్థులు తీవ్రంగా ఆక్రోషం వ్యక్తం చేస్తున్నారు.షార్ట్ సర్క్యూట్ జరిగిన కంప్యూటర్ వాడుతున్న ఎలక్ట్రిక్ మీటర్స్ ఇతర కంప్యూటర్లకు జతకల్పబడి ఉంటుండగా ఈ ఒక్క కంప్యూటర్ మాత్రమే కాలినట్లుగా చూపిస్తుండడం హాస్టల్స్ డైరెక్టర్ ఎల్. పి రాజకుమార్,అతని దోస్త్ కీచకుడు కిందిస్థాయి ఉద్యోగులతో పని కట్టుకొని చేయించినట్లుగా ఉందని విద్యార్థులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. విచారణ కమిటీ రాగానే కాలిపోయిన హాస్టల్ ఆఫీస్ కంప్యూటర్ కాలిపోయిందని దొంగ బొంకులు బొంకడం భారీ కుంభకోణానికి ఆనవాళ్లా? కాకతీయ యూనివర్సిటీ (కేయూ) హాస్టల్ ఆఫీస్‌లో ఇటీవల కంప్యూటర్ విద్యుత్ షాక్‌తో కాలిపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. గతంలో ఎన్నడూ జరగని ఈ ఘటన, ప్రతిరోజూ యధావిధిగా ఉపయోగించే కీలక కంప్యూటర్ అకస్మాత్తుగా కాలిపోవడం వెనుక పెద్ద కుట్ర ఉందని యూనివర్సిటీ విద్యార్థులు అనుమానిస్తున్నారు. కేయూ హాస్టళ్లలో జరుగుతున్న అవినీతి వ్యవహారాలపై ఆరోపణలు వెల్లువెత్తడంతో యూనివర్సిటీ యాజమాన్యం విచారణ కమిటీని ఏర్పాటు చేసిన నేపథ్యంలో, కమిటీ రాక సమయానికే ఈ కీలక కంప్యూటర్ కాలిపోవడం మరింత అనుమానాస్పదంగా మారింది. హాస్టల్ ఆఫీస్‌కు సంబంధించిన అక్రమ బిల్లులు, నకిలీ లావాదేవీలు, డిపాజిట్ వివరాలు, టెండర్ ఫైళ్లు, ఉద్యోగుల ట్రాన్స్ఫర్ సమాచారం వంటి కీలక డేటా ఇదే కంప్యూటర్‌లో ఉండటంతో, ఆధారాలను ఉద్దేశపూర్వకంగా నాశనం చేసే ప్రయత్నంగా ఈ ఘటన జరిగి ఉండవచ్చని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా హాస్టల్ ఆఫీస్‌లో నవీన్ అనే వ్యక్తి కేంద్రంగా ఈ మొత్తం వ్యవహారం నడుస్తోందని విద్యార్థుల వాదన. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా జారీ చేసిన మెస్ కార్డుల ద్వారా, విద్యార్థులు చెల్లించాల్సిన అసలు డిపాజిట్ మొత్తాల్లో సగాన్ని సొంత ఖాతాలకు మళ్లించుకున్నట్లు తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అంతేకాకుండా, హాస్టల్ ఉద్యోగులను చెప్పుచేతల్లో ఉంచుకుని, తన మాట వినని ఉద్యోగులను ఇష్టారాజ్యంగా ట్రాన్స్ఫర్లు చేయిస్తూ, అధికారిక హోదా లేకపోయినా షాడో డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. హాస్టళ్లలో ఫేక్ మిస్‌కాల్ దందా, అడ్డా లేబర్ టెండర్లు, నిబంధనలకు విరుద్ధమైన బిల్లుల సెటిల్‌మెంట్లు, భారీ ఆర్థిక అక్రమాలు ఇవన్నీ



ఒక వ్యవస్థబద్ధ కుంభకోణంగా కొనసాగుతున్నాయని విద్యార్థుల ఆరోపణ. ఈ వ్యవహారం ఇంతకాలం బయటకు రాకపోవడానికి కారణం, సంబంధిత వ్యక్తి ఒక పర్మినెంట్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ (ఏఆర్) బంధువు కావడమేనని వారు చెబుతున్నారు. ఆ బంధాన్ని అడ్డంపెట్టుకుని యూనివర్సిటీ వ్యవస్థను తన గుప్పిట్లో పెట్టుకున్నాడని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి కీలక సమయంలో కంప్యూటర్ కాలిపోవడం యాదృచ్ఛికం కాదని, ఇది పూర్తిగా ప్రణాళికాబద్ధంగా జరిగిన చర్యగా విద్యార్థులు భావిస్తున్నారు. వెంటనే కాలిపోయిన కంప్యూటర్‌లోని డేటాను ఫోరెన్సిక్ పద్ధతుల్లో రికవరీ చేసి, ఈ ఘటనకు బాధ్యులైన వారందరిపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, ఈ ఘటనకు కారణమైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నవీన్ అనే వ్యక్తిని వెంటనే విధుల నుంచి శాశ్వతంగా తొలగించాలని, అతడిని రక్షించిన అధికారుల పాత్రపై కూడా విచారణ జరిపి, అవినీతికి పాల్పడ్డ ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేయూ విద్యార్థులు యూనివర్సిటీ యాజమాన్యాన్ని, ఉన్నత విద్యాశాఖను, విజిలెన్స్ ఏసీబీ అధికారులను గట్టిగా కోరుతున్నారు.